ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5

అనకాపల్లి

జిల్లా వార్తలు

ఆదివారం 16 ఫిబ్రవరి 2025



వాట్సాప్‌లో ప్రభుత్వ సేవలు

- మన మిత్ర నంబరు 95523 00009
- హాయ్ అని టైప్ చేస్తే చాలు..
- అందుబాటులోని సర్వీసులు ప్రత్యక్షం

- 8లో

మంత్రి నారా లోకేశ్‌కు ఘన స్వాగతం



విమానాశ్రయంలో మంత్రి లోకేశ్‌కు స్వాగతం పలుకుతున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి సంధ్యారాణి, లలితకుమారి, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్సీ చిరంజీవిరావు

విశాఖపట్నం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): విజయనగరం జిల్లా భోగాపురంలో ఓ వివాహ కార్యక్రమానికి హాజరయ్యేందుకుగాను శనివారం విశాఖ వచ్చిన రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖల మంత్రి నారా లోకేశ్‌కు విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఉదయం తొమ్మిది గంటలకు విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖ చేరుకున్న లోకేశ్‌కు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, పలువురు పార్టీ నేతలు స్వాగతం పలికారు.

అనంతరం లోకేశ్ రోడ్డు మార్గంలో భోగాపురం బయలుదేరి వెళ్లారు. అక్కడ నుంచి తిరిగి మధ్యాహ్నం 12.45 గంటలకు విమానాశ్రయానికి చేరుకున్న లోకేశ్‌కు పలువురు ప్రజా ప్రతినిధులు, టీడీపీ నేతలు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఆయన ప్రత్యేక విమానంలో హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



తుమ్మపాలలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ విజయకృష్ణన్

జిల్లాలో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తుమ్మపాలలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ విజయకృష్ణన్ పాల్గొని పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.

- వార్త 8వ పేజీలో..

శరవేగంగా వాటర్ గ్రిడ్ పనులు

ఇంటింటికీ తాగునీరు అందించేందుకు చర్యలు

- గత వైసీపీ ప్రభుత్వంలో పడకేసిన జల్ జీవన్ పనులు
- కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో బ్రేక్
- జల్ జీవన్ పథకాన్ని వాటర్ గ్రిడ్‌గా మార్చి పనులు వేగవంతం చేసిన కూటమి ప్రభుత్వం

(అనకాపల్లి- ఆంధ్రజ్యోతి)

జిల్లాలో ప్రతి ఇంటికీ తాగునీరు అందించే వాటర్‌గ్రిడ్ పథకం పనులు ఊపందుకున్నాయి. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పథకం కింద ఈ పనులను ప్రారంభించినా గత వైసీపీ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో పనులు ముందుకు సాగలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక జల్ జీవన్ మిషన్ పథకానికి వాటర్ గ్రిడ్ పథకంగా పేరు మార్పు చేసి పనులు వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టింది.



అనకాపల్లి మండలం గొలగాంలో పైపులు



అనకాపల్లి మండలం తగరంపూడిలో వాటర్‌గ్రిడ్ పథకంలో భాగంగా నిర్మిస్తున్న నీళ్ల ట్యాంకు

జిల్లాలోని 572 పంచాయతీల్లో 15 లక్షలకు పైగా జనాభా ఉండగా, జల్ జీవన్ మిషన్ పథకం కింద రూ.552 కోట్ల అంచనా వ్యయంతో 1,615 పనులు చేపట్టాల్సి ఉంది. అయితే గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.237 కోట్లు ఖర్చు చేసి 928 పనులు మాత్రమే పూర్తి చేసింది. మిగిలిన 687 పనులు వివిధ దశల్లో నిలిచిపోయాయి.

జిల్లాలో 4.17 లక్షల కుటుంబాలు ఉండగా, 2.64 లక్షల కుటుంబాలకు మాత్రమే ఇంటింటికీ కొళాయిలు అమర్చారు. చాలా గ్రామాల్లో వాటి ద్వారా కూడా సక్రమంగా నీరు సరఫరా జరగడం లేదు. కొన్ని గ్రామాల్లో పైపులు ఆరుబయట వదలేశారు. ట్యాంకుల నిర్మాణాలు అరకొరగానే చేపట్టి మధ్యలో వదిలేశారు. జల్ జీవన్ మిషన్ కింద అనకాపల్లి నియోజకవర్గ పరిధిలో అనకాపల్లి, కశింకోట మండలాల్లో రూ.28 కోట్ల అంచనా వ్యయంతో మొత్తం 182 నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇందులో కేవలం 94 పనులు మాత్రమే పూర్తయ్యాయి. 88 పనులు వివిధ దశల్లో ఉండిపోయాయి.

మళ్లీ వాటర్ గ్రిడ్ దిశగా అడుగులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జల్ జీవన్ మిషన్ పథకానికి వాటర్ గ్రిడ్ పథకంగా పేరు మార్పు చేసి పనులు వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టింది. 2014-19 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో వాటర్ గ్రిడ్ పథకాన్ని అమలు చేసింది. మండలం, గ్రామ పంచాయతీలను యూనిట్‌గా తీసుకొని క్లస్టర్లుగా విభజించి ఇంటింటికీ సురక్షిత తాగునీరు కొళాయిల ద్వారా అందించింది. ఇప్పుడు మళ్లీ జిల్లాలో ప్రతి ఇంటికీ మంచినీటి కొళాయితో పాటు రోజుకు తలసరి 55 లీటర్ల నీటిని సరఫరా చేయడమే లక్ష్యంగా వాటర్ గ్రిడ్ పథకాన్ని అమలు చేస్తోంది. వాటర్ గ్రిడ్ పథకం ద్వారా

... మిగతా 8వ పేజీలో

తుమ్మపాలలో వీఎంఆర్‌డీఏ పార్కు

- హైదరాబాద్ ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేయాలని నిర్ణయం
- హెల్త్ సిటీ కోసం భూముల పరిశీలన
- సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణంపై దృష్టి



తుమ్మపాల చెరువు

(విశాఖపట్నం - ఆంధ్రజ్యోతి)

అనకాపల్లి జిల్లా కేంద్రంలో విశాఖ మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ(వీఎంఆర్‌డీఏ) కొన్ని అభివృద్ధి పనులు చేయాలని నిర్ణయించింది. దాదాపుగా రెండు దశాబ్దాల క్రితం రావు గోపాలరావు పేరుతో ఆడిటోరియం నిర్మించింది. ఆ తరువాత భారీ వ్యయంతో ఎటువంటి ప్రాజెక్టులు చేపట్టలేదు. వీఎంఆర్‌డీఏలో అనకాపల్లి జిల్లా కూడా కీలకమైనందున స్థానిక ప్రజలకు ఉపయోగపడేలా కొన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని వీఎంఆర్‌డీఏ ఛైర్మన్, కమిషనర్‌లను కూటమి నేతలు గత కొద్ది కాలంగా కోరుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలందరికీ ఉపయోగపడేలా హెల్త్ సిటీ ఏర్పాటు చేయాలని వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ సూచించారు.

అచ్యుతాపురం, పరవాడ, నక్కపల్లి తదితర ప్రాంతాల్లోని పరిశ్రమల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున బాధితులను మెరుగైన చికిత్స కోసం విశాఖపట్నం తీసుకువస్తున్నారని, ఇక్కడికి చేరేసరికి జాప్యం జరిగి కొందరు ప్రాణాలు కోల్పోతున్నందున అందుబాటులో మంచి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు

... మిగతా 8వ పేజీలో

బర్డ్ ఫ్లూ టెన్షన్



చికెన్, గుడ్లు వినియోగంపై అనుమానాలు

- ఆందోళన అవసరం లేదంటున్న వైద్యులు
- బాగా ఉడికించిన తరువాత మాత్రమే తీసుకోవాలని సూచన
- ఆమ్లెట్లు, సగం ఉడికిన గుడ్లు, గ్రిల్డ్ చికెన్, ఉడికీ, ఉడకని చికెన్‌కు దూరంగా ఉంటే మంచిది
- బర్డ్ నుంచి మనిషికి ఫ్లూ సోకే అవకాశం చాలా తక్కువ
- అయినా తగిన జాగ్రత్తలు తీసుకోవడం మేలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి):

రాష్ట్రంలో ఇప్పుడు బర్డ్ ఫ్లూ టెన్షన్ పెడుతోంది. ఫ్లూ బారినపడి అనేకచోట్ల పెద్దఎత్తున కోళ్లు మృతిచెందుతున్నాయి. ఇటువంటి తరుణంలో కోడిమాంసం, గుడ్లు తినొచ్చా?, తినకూడదా?...అనే అనుమానాలు జనంలో వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పలువురు వైద్యులతో మాట్లాడి అందిస్తున్న ప్రత్యేక కథనం....

బర్డ్ ఫ్లూ అనేది కోళ్లకు, వాటి ద్వారా మనుషులకు వస్తుంది. దీన్ని ఏవియన్ ఇన్‌ఫ్లూయెంజా అని పేర్కొంటారు. దీనిని తొలిసారి 2006లో భారత్‌లో గుర్తించారు. అప్పటి నుంచి అడపాదడపా ఏదో ఒక రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ వ్యాప్తిచెందిందనే వార్తలు వస్తూనే ఉన్నాయి. తాజాగా ఉమ్మడి పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, గుంటూరు జిల్లాల్లో వేలాది కోళ్లు చనిపోయాయి. అయితే, బర్డ్ ఫ్లూ గురించి అంత ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు అంటున్నారు. బర్డ్ ఫ్లూ వెలుగుచూసిన ప్రాంతం నుంచి పది కిలోమీటర్ల మేర మాత్రమే వేగంగా వ్యాప్తి చెందుతుంది. అంతేగాకుండా బర్డ్ ఫ్లూ సోకిన ప్రాంతాల్లో గల ఫారాల్లోని కోళ్లను పూర్తిగా పాతిపెట్టారు. అందువల్ల

... మిగతా 8వ పేజీలో

పిల్లలను ఓ కంట కనిపెట్టండి

కొంతమందిలో చిన్న వయసు నుంచి ప్రవర్తనలో మార్పులు

- తల్లిదండ్రులు సకాలంలో గుర్తించాలంటున్న వైద్యులు
- లేనిపక్షంలో కౌమార దశకు వచ్చేసరికి మానసిక సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరిక
- అడిగినవన్నీ అందించాల్సిన అవసరం లేదు
- ఆర్థిక పరిస్థితులు, కుటుంబ ఇబ్బందులు వంటివి అర్థమయ్యేలా చెప్పాలి
- వారికి ప్రతిరోజూ కొంత సమయం కేటాయించాలి
- అతి గారాబంతో అనేక రకాల ఇబ్బందులు



విశాఖపట్నం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి):

పిల్లల వైఖరిలో తీవ్రమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. తల్లిదండ్రులు చెప్పే మాటలను వినేందుకు కొంతమంది ఇష్టపడడం లేదు. అయితే అటువంటి పరిస్థితిని ప్రాథమిక దశలోనే గుర్తించి, సరిదిద్దాలని వైద్యులు సూచిస్తున్నారు. చిన్న వయసులో తల్లిదండ్రుల మాట వినని పిల్లలు...కౌమార దశకు వచ్చేసరికి విపరీతమైన ధోరణి తారస్థాయికి చేరి మానసిక సమస్యల బారినపడే అవకాశముందని హెచ్చరిస్తున్నారు. పిల్లలను తొలి నుంచి ఒక కంట కనిపెడుతూ ఉండడం, వారి వ్యవహారశైలిలో వస్తున్న మార్పులను గుర్తించి సరిచేయడం ద్వారా తప్పుడు మార్గాల వైపు వెళ్లకుండా, ఇతర సమస్యల బారినపడకుండా కాపాడుకునేందుకు అవకాశం ఉంటుందని మానసిక వైద్యులు సూచిస్తున్నారు.

సెల్‌ఫోన్‌తో సమస్యతో మొదలు..

ప్రతి ఒక్కరికీ ఇప్పుడు స్మార్ట్ ఫోన్ అత్యవసర వస్తువుగా మారిపోయింది. పెద్దలే కాదు.. పిల్లలు కూడా స్మార్ట్ ఫోన్ లేకపోతే తల్లిపెట్టే గోరు ముద్దలను కూడా తినడం లేదు. ఇదంతా తల్లిదండ్రులు చేసిన అలవాటే. అయితే, ఈ అలవాటే భవిష్యత్తులో పిల్లలను అనేక ఇబ్బందుల బారినపడేలా చేస్తుంది. ఒక వయసు దాటిన తరువాత పిల్లల గంటల తరబడి ఫోన్‌కు అలవాటు పడి అనేక సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. గంటల తరబడి ఫోన్ చూడడం వల్ల బ్రెయిన్‌లో ఉండే వైట్ మేటర్ (మెదడులోని టిష్యూ)పై ప్రభావం పడుతోంది. సాధారణంగా మెదడు విశ్రాంతి కోరుకున్నప్పుడు వెంటనే రెస్ట్ మోడ్‌లోకి వెళ్లాలి. అలా వెళ్లడం ద్వారా

... మిగతా 8వ పేజీలో

కీచక పీఈటీ విధుల నుంచి తొలగింపు

విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఘటనపై డీఈవో విచారణ

- వాస్తవమని తేలడంతో చర్యలు
- చోద్యం హైస్కూల్ హెచ్‌ఎంకు షోకాజ్ నోటీసు
- కలెక్టర్‌కు నివేదిక



చోద్యం హైస్కూల్‌లో హెచ్‌ఎం శ్రీనివాసరావును విచారిస్తున్న డీఈవో అప్పారావునాయుడు

కృష్ణాదేవిపేట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి):

గొలుగొండ మండలం చోద్యంలోని జడ్పీ ఉన్నత పాఠశాల బాలికల పట్ల కాంట్రాక్టు వ్యాయామ ఉపాధ్యాయుడు (పీఈటీ) అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటనపై శనివారం డీఈవో అప్పారావు విచారణ చేపట్టారు. వాస్తవమని తేలడంతో అతనిని విధుల నుంచి తొలగించారు. సుమారు రెండు వారాల క్రితం జరిగిన ఈ సంఘటన గురించి శుక్రవారం ఉదయం సోషల్ మీడియాలో రావడంతో కలెక్టర్ స్పందించి విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. దీంతో శనివారం గొలుగొండ మండలం చోద్యం హైస్కూల్‌కు గొలుగొండ ఎంఈవోలు

... మిగతా 8వ పేజీలో

రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ



రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్పీ తుహిన్ సిన్హా

రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అనకాపల్లి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం హెల్మెట్ బైక్ ర్యాలీ నిర్వహించారు. రింగురోడ్డు జంక్షన్ నుంచి మెయిన్‌రోడ్డు మీదుగా నెహ్రూ చౌక్ వరకు, అక్కడి నుంచి కొత్తూరు డీఎస్పీ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ద్విచక్ర వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు.

- వార్త 8వ పేజీలో..



రైవాడ కాలువ నుంచి ఊర చెరువుకు వెళ్లే కాలువ పూడిక తొలగిస్తున్న దృశ్యం

ఉపాధి పనులతో పంట కాలువలకు మోక్షం

- కాశీపురంలో పది కాలువల్లో పూడిక తొలగింపు

దేవరాపల్లి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి):

ఉపాధి పనులతో పంట కాలువలకు మోక్షం కలుగుతోంది. రైవాడ జలాశయం నుంచి ఆయకట్టు చెరువులకు వెళ్లే పంట కాలువలు ఎప్పటి నుంచో పూడుకుపోయాయి. దీంతో మండలంలోని కాశీపురంలో పది కాలువల్లో చెత్తను తొలగించడంతో పాటు పూడికలను ఉపాధి కూలీలు తొలగించారు. కొంత మేర లోతు తవ్వారు. దీని వల్ల నీరు వృథా కాకుండా నేరుగా చెరువులకు రైవాడ జలాశయం నుంచి నీరు చేరి, ఆయకట్టుకు నేరుగా చెరువుల నుంచి పంట కాలువల ద్వారా నీరు చేరుతుంది. ఉపాధి హామీ పథకం కింద కూటమి ప్రభుత్వం పంట కాలువల పనులు చేయాలన్న ఆదేశాలతో ఈ పనులు జోరుగా సాగుతున్నాయి.

ఇకపై ఎవరికి ఏ సమస్య వచ్చినా

నేరుగా జీఎంను కలిసే వెసులుబాటు

- ఇక్కడి ప్రతినిధులతో ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాకుంటే నేరుగా నాకు ఫోన్ చేయవచ్చు
- అధిస్తాన్‌లో ఎగ్జిక్యూటివ్, ఆపై అధికారుల సమావేశంలో సంస్థ భారత భాగస్వామి దొరస్వామి



కర్మాగారం ప్రతినిధులతో మాట్లాడుతున్న దొరస్వామి

అచ్యుతాపురం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : అధిస్తాన్ కర్మాగారంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు కావలసిన సదుపాయాలను కల్పిస్తూ గౌరవించి పనిచేయించుకోవాలని సంస్థ భారత భాగస్వామి దొరస్వామి అన్నారు. కర్మాగారంలోని నాలుగు యూనిట్లలో పనిచేస్తున్న ఎగ్జిక్యూటివ్, ఆపై అధికారులతో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఇకపై ఎవరికి ఏ సమస్య వచ్చినా నేరుగా జీఎంను కలిసే విధంగా నేటినుంచి ఉద్యోగులకు వెలుసుబాటు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. ఇక్కడి ప్రతినిధులతో సమస్యలు పరిష్కారం కాకుంటే నేరుగా తనకు ఫోన్ ద్వారా తెలియజేయాలని సూచించారు. ఇకపై సంస్థలో ఉద్యోగులు, అధికారుల మధ్య ఎటువంటి పొరపొచ్చాలు ఉండరాదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాలుగు యూనిట్ల జీఎంలతో పాటు అన్ని శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

పాఠశాలలకు పూర్వవైభవమే లక్ష్యం కావాలి

- శిక్షణ తరగతుల్లో ఎంఈవోలు వేణుగోపాలరావు, శివనాయుడు



ఉపాధ్యాయుల శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న ఎంఈవో శివనాయుడు

మునగపాక, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ తీసుకువచ్చిన కొత్త విధానంతో ఇక నుంచి మండలంలో రెండు స్కూల్ కాంప్లెక్స్‌ల ద్వారా శిక్షణ తరగతులు జరుగుతాయని ఎంఈవోలు డి.వేణుగోపాలరావు, బుద్ద శివనాయుడు తెలిపారు. మండలంలోని మునగపాక, గణపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శనివారం స్కూల్ కాంప్లెక్స్ స్థాయి శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మండలంలో ఐదు స్కూల్ కాంప్లెక్స్‌లు ఉండేవన్నారు. పాఠశాలలకు పూర్వవైభవమే లక్ష్యంగా ఉపాధ్యాయులు విద్యా ప్రమాణాలను పెంచాలన్నారు. ఒకటి, రెండు, తరగతులతో పాటు మూడు, నాలుగు, ఐదు తరగతులకు సంబంధించి తెలుగు, ఇంగ్లీషు, హిందీ, గణితం, పీఎస్, ఎన్ఎస్, సోషల్, వ్యాయామ అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు ముత్యాల జయలక్ష్మి, మట్టా శ్రీనివాసరావు, శంకరరావు, అప్పారావు, సీఆర్పీలు లక్ష్మీనారాయణ, అచ్యుతకృష్ణ, నూకేష్ తదితరులు పాల్గొన్నారు.



మునగపాకలో స్వచ్ఛతపై ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, గ్రామస్థులు



రాంబిల్లిలో చెత్తాచెదారాన్ని తొలగిస్తున్న వివిధ శాఖల సిబ్బంది

స్వచ్ఛతపై ప్రతిన

- నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' నిర్వహణ
- పరిసరాల పరిశుభ్రత పాటించిన వివిధ శాఖల అధికారులు, సిబ్బంది
- కొన్నిచోట్ల అవగాహన ర్యాలీలు



ఎలమంచిలిలోని కొత్తపేటలో తడి, పొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న చైర్‌పర్సన్ రమాకుమారి

ఎలమంచిలి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు చోట్ల శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మునిసిపాలిటీతో పాటు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు, మేజర్ పంచాయతీ ఏటికొప్పాక, రేగుపాలెం తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల ఆవరణను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ఎలమంచిలిలో చైర్‌పర్సన్ రమాకుమారి, కమిషనర్ ప్రసాదరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావులు మునిసిపల్ సిబ్బందితో కలిసి కొత్తపేట వార్డులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రజలంతా పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. తడి, పొడి చెత్తపై అవగాహనను పెంపొందించుకోవాలని సూచించారు. ఇంటింటికీ వచ్చే పారిశుధ్య సిబ్బందికి తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలన్నారు. దోమల నివారణకు ప్రతి ఇంటి సెప్టిక్ ట్యాంకు గొట్టాలపై నెట్‌లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, పట్టణంలోని గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులంతా కలిసి కళాశాలల పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ఏటికొప్పాకలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వీఏవోలు అంతా కలిసి గ్రామ వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. రేగుపాలెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులంతా పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతపై అంతా ప్రతిజ్ఞ చేశారు. ఇదిలావుంటే, రేగుపాలెం హైస్కూల్‌లో ఈ కార్యక్రమంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్ఎం గణేష్, ఉపాధ్యాయులు ఆనంద్, రత్నరాజు, కాశి తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి : స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించారు. రాంబిల్లిలో ఈవోపీఆర్‌డీ రాజు ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్, రెవెన్యూ, సచివాలయ, పంచాయతీ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

మునగపాక: పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీడీవో ఎం.ఉషారాణి సూచించారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మునగపాకలో వివిధ శాఖల అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆది ఉమామహేశ్వరరావు, పలు శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

చీమలాపల్లిలో కాశీ విశ్వేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ



పూజల్లో పాల్గొన్న ధర్మశ్రీ, అమర్‌నాథ్ తదితరులు

అచ్యుతాపురం రూరల్, ఫిబ్రవరి 15, (ఆంధ్రజ్యోతి): చీమలాపల్లిలో అన్నపూర్ణాదేవి సమేత కాశీవిశ్వేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచి స్వామివారికి విశేష పూజలు జరిపారు. ఈ వేడుకలకు వైసీపీ నేతలు కరణం ధర్మశ్రీ, గుడివాడ అమర్‌నాథ్, బొడ్డేడ ప్రసాద్, గండి రవి కుమార్ తదితరులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. మండల నాయకులు నాగిరెడ్డి ఈశ్వరరావు, ఈత బాబూరావు, కోట్ని శివ, పిన్నమనేని రవీంద్ర రాజు, కిరణ్‌లతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అప్పన్నపాలెంలో అభయాంజనేయ తీర్థం

రాంబిల్లి, ఫిబ్రవరి 15, (ఆంధ్రజ్యోతి) : అప్పన్నపాలెంలో అభయాంజనేయ తీర్థాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నసమారాధన ఏర్పాటైంది. సాయంత్రం ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ధ్వజస్తంభం రాటకు ప్రత్యేక పూజలు

మునగపాక, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : తిమ్మరాజుపేటలో కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం చురుగ్గా సాగుతోంది. ఇందులో భాగంగా ఆలయం ఆవరణలో ధ్వజస్తంభం ఏర్పాటు నిమిత్తం తెచ్చిన రాటకు శనివారం సర్పంచ్ భీమిశెట్టి మంగలక్ష్మితో పాటు పలువురు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ధ్వజస్తంభం ఏర్పాటుకు సర్పంచ్ కుటుంబీకులు రూ. ఐదు లక్షలు విరాళాన్ని ఇస్తున్నారని తెలిపారు.

అచ్యుతాపురంపై మంచు ముసుగు



అచ్యుతాపురంలో ఉదయం ఏడు గంటలకు దట్టంగా కురుస్తున్న మంచు

అచ్యుతాపురం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం అచ్యుతాపురం, పరిసర ప్రాంతాల్లో శనివారం పొగమంచు దట్టంగా కురిసింది. ఉదయం ఎనిమిది గంటల వరకు మంచుతెరలు వీడక పోవడంతో వాకింగ్‌కు వెళ్లే వారితో పాటు విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎదురుగా ఉంటే మనిషి సైతం కనిపించకపోవడంతో వాహనచోదకులు లైట్లు వేసుకుని రాకపోకలు సాగించారు. సెజ్ కర్మాగారాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను తీసుకువెళ్లే బస్సులు, ఇతర వాహనచోదకుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. కాగా అధిక మంచు కారణంగా జీడిమామిడి, మామిడి పూతలు రాలిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

'అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలి'



సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకరరావు

మునగపాక, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) అధికారులు విధులను బాధ్యతగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి ప్రభాకరరావు సూచించారు. శనివారం ఇక్కడ వివిధ శాఖల అధికారులతో ఏర్పాటైన సమావేశంలో మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చే వినతులపై వెంటనే స్పందించి, తగిన న్యాయం చేయాలన్నారు. ఎంపీడీవో ఎం.ఉషారాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఇదిలావుంటే, తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన మండల సమన్వయ కమిటీ సమావేశానికి హాజరైన ప్రత్యేకాధికారి ప్రభాకరరావు అధికారులకు పలు సూచనలు చేశారు. తహసీల్దార్ ఆది ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో ఎం.ఉషారాణి, ఎస్ఐ పి.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి కాలువ గట్టు ఆక్రమణ

- చెట్లు నరికివేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు
- సాగునీటి శాఖాధికారులకు కూటమి నేతలు, రైతులు ఫిర్యాదు
- ఇరిగేషన్ ఏఈ శ్రీరామ్మూర్తి పరిశీలన
- ఆక్రమణదారులకు నోటీసులు ఇస్తామని వెల్లడి



గట్టుపై ఉన్న తాటి చెట్లను తొలగించిన దృశ్యం

పాయకరావుపేట రూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద రాంభద్రపురం రెవెన్యూ పరిధిలోని పూడు పల్లపు కాలువ గట్టును రియల్ ఎస్టేట్ వ్యాపారులు తొలగించారు. చెట్లను కూడా నరికివేసి లేఅవుట్ వేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దీనిపై గ్రామానికి చెందిన కూటమి నాయకులు, రైతులు శనివారం సాగునీటి శాఖాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో సాగునీటి శాఖ ఏఈఈ జి.శ్రీరామ్మూర్తి అక్కడికి వచ్చి పరిశీలించారు. సుమారు 400 మీటర్ల పొడవు, 8 అడుగుల వెడల్పు గల గట్టును, చెట్లను తొలగించినట్టు అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా ఏఈ శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ కాలువ గట్టు ఆక్రమణదారులకు నోటీసులు ఇస్తామన్నారు. రెవెన్యూ అధికారులతో కాలువ గట్టు సర్వే చేయించి గట్టును యథావిధిగా పటిష్ఠంగా చేయించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చించలపు ప్రదీప్, కలిగట్ల శ్రీనివాసరావు, శింగంశెట్టి నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ మంచిగంటి రాజు, బీజేపీ నాయకుడు కలిగట్ల మూలాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా ఆలయ ప్రారంభోత్సవం





ఆలయ ప్రారంభోత్సవానికి హాజరైన భక్తజనం... ఆలయంలోప్రతిష్ఠించిన సుబ్రహ్మణ్యస్వామి, పంచముఖ ఆంజనేయస్వామి

నక్కపల్లి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక వీవర్స్ కాలనీలో నూతన సుబ్రహ్మణ్యస్వామి, పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శిఖరంపై కలశ స్థాపన అనంతరం ,వేదపండితులు శాస్త్రోక్తంగా ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామి, పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఆ పక్కనే ఉన్న విఘ్నేశ్వర ఆలయ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. మధ్యాహ్నం వేల మంది భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఉత్సాహంగా 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర'





మండల పరిషత్ సమావేశ హాలులో పరిశుభ్రం చేస్తున్న అధికారులు... నక్కపల్లిలో మానవహారం చేపడుతున్న దృశ్యం

పాయకరావుపేట/పాయకరావుపేట రూరల్/కోటవురట్ల/నక్కపల్లి/ఎస్.రాయవరం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఉత్సాహం నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, సిబ్బంది పరిశుభ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పాయకరావుపేట మండల పరిషత్ కార్యాలయాన్ని అధికారులు, సిబ్బంది పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ ఏవో సీహెచ్ఆర్‌కే.వర్మ, సిబ్బంది మండల పరిషత్ ఆవరణలో చెత్తను తొలగించడంతో పాటు సమావేశ హాలు, వివిధ విభాగాల గదుల్లో బూజు దులిపి కిటికీలు శుభ్రం చేశారు. అలాగే మండలంలోని శ్రీరాంపురం, మంగవరం, సత్యవరం, పెంటకోట, పెదరాంభద్రపురం గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో జయప్రకాశరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు.

అలాగే నక్కపల్లి వెలుగు కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి ప్రసాద్, ఎంపీడీవో సీతారామరాజు, ఏరియా కో-ఆర్డినేటర్ సత్యవేణి, ఈవోపీఆర్‌డీ శ్రీను, ఏపీఎం శ్రీనివాస్ తదితరులు స్వచ్ఛ ఆంధ్రాపై వీవోఏలకు అవగాహన కల్పించారు. గ్రామాల వారీగా షెడ్యూల్ తయారు చేశారు. నక్కపల్లి మండలంలో 7,700 హోం కంపోస్టులు, కిచెన్ గార్డెన్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేసి, మానవహారం నిర్వహించారు. రాజయ్య పేట సముద్రతీరం వద్ద పలు వ్యర్థాలను ఏరివేశారు. రాజయ్యపేట సచివాలయ పారిశుధ్య సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని గొడిచెర్ల పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణి ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ నేత అల్లు రమణ, జనసేన నాయకుడు నల్లల రత్నాజీ, రమణ, శ్రీను, సుబ్బు, చరణ్, సురేశ్, నాని తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల మండలంలోని కొడవటిపూడి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. శనివారం కొడవటిపూడి సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పురవీధుల్లో అవగాహన కార్యక్రమం చేశారు. అనంతరం ప్రజలకు అవగాహన కోసం ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎం.కృష్ణప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. అలాగే కోటవురట్ల సబ్ ట్రెజరీ, వ్యవసాయ శాఖ కార్యాలయాల ఆవరణలో శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీవో రామారావు, మండల వ్యవసాయాధికారి సరోజని పాల్గొన్నారు. ఎస్.రాయవరం మండలంలోని దార్లపూడి గ్రామంలో మండల ప్రత్యే అధికారి కె.మనోరమ ఆధ్వర్యంలో పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే కాకుండా ర్యాలీలు నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. అలాగే గ్రామాల్లో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల వద్ద, పంచాయతీ కార్యాలయాల పరిసరాల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు శక్తి సామర్థ్యాలు పెంపొందించుకోవాలి

- స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఎంఈవో గాంధీ

పాయకరావుపేట, ఫిబ్రవరి 15: మెరుగైన విద్యాబోధన కోసం ఉపాధ్యాయుల శక్తి సామర్థ్యాలు పెంపొందించుకోవాలని మండల విద్యా శాఖాధికారి కేఎస్.గాంధీ సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు మండలంలోని మంగవరం, ఎస్.నర్సాపురం, రాజానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శనివారం నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలలో ఆయన మాట్లాడారు. ప్రతీ పంచాయతీలో ఒక మోడల్ స్కూల్ ఏర్పాటుచేసి ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఐదుగురు ఉపాధ్యాయులు పనిచేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున మెరుగైన విద్యాబోధన కోసం ఉపాధ్యాయుల శక్తి సామర్థ్యాలు పెంపొందించుకోవాలన్నారు. ఈ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశాల్లో ఎంఈవో-2 రమేష్‌బాబు, వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 350 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు

నక్కపల్లి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నక్కపల్లి, వేంపాడు, చినదొడ్డిగల్లు, గొడిచెర్ల స్కూల్ కాంప్లెక్స్‌ల పరిధిలో శనివారం ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో కె.నరేశ్ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. టెన్త్‌లో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు దృష్టిసారించి నూరుశాతం ఫలితాల సాధించాలని ఈ సందర్భంగా ఎంఈవో సూచించారు. ప్రతి రోజూ పాఠశాలలకు పిల్లలు హాజరయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్లు ఎస్‌వీఎస్ ఆచార్యులు, సుజన రంజని, వైవీ రమణ, శేఖర్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ



మాసాహెబ్‌పేటలో సీఎంఆర్ఎఫ్ చెక్కును అందిస్తున్న టీడీపీ నాయకులు

పాయకరావుపేట రూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాసాహెబ్‌పేటలో కంకిపాటి నాగసత్యవతికి టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి శనివారం చిట్టిబాబు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. నాగసత్యవతి ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకోవడంతో వైద్య ఖర్చుల కోసం హోం మంత్రి అనిత సిఫారసు మేరకు మంజూరైన రూ.1.62 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.వెంకటేశ్వరరావు, చింతకాయల రాంబాబు, పి.వెంకటరమణ, బి.అప్పారావు, గంగారావు, కంకిపాటి గోవింద్, వెలుగుల నానాజీ, గంగారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వ్యక్తిపై కేసు

రావికమతం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా వ్యవసాయ భూమిని లేఅవుట్‌గా మార్చడంతో పాటు ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్టు తహసీల్దార్ వెంకటరమణ తెలిపారు. గుడ్డిప రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 44, 45లో అగనంపూడికి చెందిన వ్యక్తి 14 ఎకరాల జిరాయితీ భూమిని కొనుగోలు చేశారన్నారు. ఈ భూమికి అనుమతులు లేకుండా లేఅవుట్‌గా మార్చారని విచారణలో తేలిందన్నారు. అలాగే ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకు నట్టు సర్వేలో వెల్లడి కావడంతో క్రిమినల్ కేసు నమోదు చేయాలని సిఫారసు చేసినట్టు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా సమయాల్లో మార్పు

ఎస్. రాయవరం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పెద్దాపురం నుంచి పాయకరావుపేట వరకు ఉన్న 132 కేవీ లైన్ మరమ్మతు పనుల కారణంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా సమయాల్లో మార్పు ఉంటుందని ఏపీఈపీడీసీఎల్ కార్య నిర్వాహక ఇంజనీర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. త్రీ ఫేస్ మార్పునకు సంబంధించి శనివారం అర్ధరాత్రి ఒంటి గంట నుంచి ఉదయం ఏడు గంటల వరకు, మరలా సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు పనులు జరుగుతాయన్నారు. ఈ మేరకు త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని చెప్పారు. గ్రామాల్లో వినియోదారులంతా ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

వేంపాడులో వ్యాక్సినేషన్

నక్కపల్లి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో శనివారం 0 నుంచి 5 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న పిల్లలందరికీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి ప్రసాద్, ఎంపీడీవో సీతారామరాజు మాట్లాడుతూ పిల్లలకు క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం వ్యాక్సినేషన్ చేయాలని సూచించారు. మండలంలోని వేంపాడు గ్రామ సచివాలయంలో వ్యాక్సినేషన్ ప్రక్రియను వారు పరిశీలించారు. గర్భిణులకు కూడా సకాలంలో ఇంజక్షన్లు ఇవ్వాలని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



80వ వార్డులో తడి, పొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న జెడ్సీ రమణ



నూకాంబిక ఆలయ ఆవరణలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఈవో సుజాత



ఈపీడీసీఎల్ కార్యాలయం ఆవరణలో...



కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో...

స్వచ్ఛతపై సమైక్యరాగం

- అనకాపల్లి, కశింకోట మండలాల్లో పలుచోట్ల 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' నిర్వహణ
- తుమ్మపాలలో హాజరైన కలెక్టర్ విజయకృష్ణన్, ఆర్డీవో
- ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో చెత్తాచెదారాన్ని తొలగించిన అధికారులు

తుమ్మపాల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ సూచించారు. తుమ్మపాలలో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజల నుంచి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పరిసరాలతో పాటు వ్యాపార సముదాయాల వద్ద పరిశుభ్ర వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లపై చెత్తను వేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హోటళ్లు, దుకాణాల యాజమాన్యాలు డస్టుబిన్‌లను ఏర్పాటు చేసుకుని అందులో చెత్తను వేయాలన్నారు. అలాగే తడి, పొడి చెత్త సేకరణపై పంచాయతీ అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో షేక్ ఆయిషా, మండల ప్రత్యేకాధికారిణి సుబ్బలక్ష్మి, డీపీవో శిరీషారాణి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో కె.రాజ్‌కుమార్, ఎంపీడీవో కేవీ నరసింహరావు, సంపద కేంద్రాల జిల్లా కో-ఆర్డినేటర్ ఈ.నాగలక్ష్మి, పంచాయతీ ఈవో ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఈపీడీసీఎల్ కార్యాలయంలో అధికారులంతా కార్యాలయ ఆవరణాన్ని శుభ్రం చేశారు. ఈపీడీసీఎల్ ఎస్ఈ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రకు కట్టుబడి ఉండాలన్నారు. తుమ్మపాల పంచాయతీ బవులవాడలో పంచాయతీ అధికారులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు.

కలెక్టరేట్‌లో...

అనకాపల్లి కలెక్టరేట్ : కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఆర్వో సత్య నారాయణరావు, కలెక్టరేట్ ఏవో బీవీ రాణి హాజరై పరిసరాల పరిశుభ్రతను చేపట్టారు. ఆవరణలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో...

జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏఎస్పీ దేవప్రసాద్ హాజరై పరిసరాల పరిశుభ్రత గురించి, స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా అక్కిరెడ్డిపాలెం పంచాయతీలో చేపట్టిన ఈ కార్యక్రమానికి జిల్లా అగ్రికల్చరల్ ఏడీ రామారావు హాజరై పరిసరాల పరిశుభ్రతను చేపట్టారు. తడి చెత్త, పొడి చెత్త గురించి గృహిణులకు వివరించారు. ప్రతి ఇంటికి డస్టుబిన్‌లను పంపిణీ చేశారు. సర్పంచ్ సాలాపు శాంతి, టీడీపీ నాయకులు సాలాపు సూరిఅప్పారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



తుమ్మపాలలో తడి, పొడి చెత్త సేకరణ విధానంపై అవగాహన కల్పిస్తున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, అధికారులు

అనకాపల్లి టౌన్ : పట్టణంలోని పలుచోట్ల స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను అధికారులు నిర్వహించారు. జీవీఎంసీ జోనల్ కమిషనర్ బీవీ రమణ ఆధ్వర్యంలో పలుచోట్ల కార్యక్రమాన్ని చేపట్టారు. 80వ వార్డులో తడి, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అలాగే, నూకాంబిక ఆలయ ఆవరణలో ఇన్‌చార్జి ఈవో సుజాత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో చెత్తను తొలగించడంతో పాటు పిచ్చి మొక్కలను తొలించారు.

కొత్తూరు : గ్రామాలను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ ఎస్.గణేశ్ అన్నారు. తగరంపూడిలో పారిశుధ్య కార్మికులతో ఏర్పాటైన సమావేశంలో మాట్లాడారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కశింకోట : గ్రామాల్లోని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో వి.వి.రవికుమార్ సూచించారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మేజర్ పంచాయతీ తాళ్లపాలెంలో పర్యటించి పంచాయతీ కార్మికులకు పలు సూచనలు చేశారు. పంచాయతీల్లో సేకరించిన చెత్తను సంపద కేంద్రాలకు తరలించాలన్నారు.



జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో పరిసరాల పరిశుభ్రత



కశింకోట మండలం తాళ్లపాలెంలో అవగాహన ర్యాలీ ఎంపీడీవో

సత్యసాయి ఆలయంలో సామూహిక సీమంతాలు



సత్యసాయిబాబా మందిరంలో సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల సత్యసాయి సేవా మందిరంలో శనివారం గర్భిణులకు సామూహిక సీమంతాలు జరిపారు. తొలుత బాబాకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సంస్థల అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు కశిరెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ బాబా శతజయంత్యుత్సవంలో భాగంగా 120 మంది గర్భిణులకు సీమంతాలు జరిపి పసుపు కుంకుమ, చీర, జాకెట్, స్వీట్లు, వస్త్రాలు, గాజులను సంస్థ ద్వారా అందజేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ కేవీఎస్ రామ్మూర్తి, జిల్లా సంస్థ మాజీ అధ్యక్షుడు కృష్ణంరాజు, కామరాజు, సాయిలక్ష్మి, భారతి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించని 20 మందిపై కేసులు



కశింకోట కూడలిలో వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ లక్ష్మణరావు

కశింకోట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం ఉండదని ఎస్ఐ లక్ష్మణరావు అన్నారు. శనివారం కశింకోట, బయ్యవరం, తాళ్లపాలెం కూడళ్లలో ఆయన వాహన తనిఖీలను చేపట్టారు. విజుబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతి రోజూ ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు, జీపులు తదితరాల్లో ప్రయాణించేవారు సీటు బెల్టులను విధిగా ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమన్నారు. హెల్మెట్ ధరించని, డ్రైవింగ్ లైసెన్సులు లేని, వాహనాలకు నంబరు ప్లేట్లు లేని, మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తున్న తదితరాలకు సంబంధించి ఇరవై కేసులు నమోదు చేసినట్టు చెప్పారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకుంటూ నిబంధనలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



నల్లమారమ్మ ఉత్సవ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న పీలా గోవింద తదితరులు

తుమ్మపాల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లిలోని బీఆర్టీ కాలనీ, రామాపురం, రామభద్రపురం, కృష్ణాపురం కాలనీల్లో ఈనెల 18న నల్లమారమ్మ అమ్మ వారి ఉత్సవం జరగనుంది. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పోలమాంబ ఆలయాల్లో విశేష పూజలు

పరవాడ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : ఈ.బోనంగి ఫార్మా పునరావాస కాలనీలోని ఓ ప్రైవేటు పాఠశాల సమీపంలో కొలువుదీరిన పోలమాంబ ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. వేకువజాము నుంచి విశేష పూజలు ప్రారంభమయ్యాయి. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాజీ సర్పంచ్ అట్టా సన్యాసి అప్పారావు, స్థానిక నాయకులు ఇల్లపు ప్రసాద్, కర్రి దోశేంద్ర, బొండా అప్పారావులతో పాటు పెద్ద సం ఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అలాగే జీవీఎంసీ 79వ వార్డు దేశపాత్రునిపాలెంలో పోలమాంబ ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులు అమ్మవారికి పసుపు కుంకుమలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఊరూరా.. ఆధ్యాత్మిక వేడుకలు



దేశపాత్రునిపాలెంలో అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే బండారు

సీతారామాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠ

సబ్బవరం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : బంగార మ్మపాలెం కోదండసీతారామాలయ ఆవరణలో ధ్వజస్తంభం ప్రతిష్ఠా మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు శాస్త్రోక్తంగా ఈ వేడుకను జరిపించారు. గురుదేవ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు జగదీశ్‌బాబు ఆధ్వర్యంలో శరగడం రమేశ్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకుడు గండి రవికుమార్, గ్రామ పెద్దలు దాడి కన్నంనాయుడు, కోటి, సర్పంచ్ దాడి లావణ్య, ఎంపీ టీసీ రాపేటి అరుణ, రాపేటి రాము, యడ్ల నాయుడు, భీశెట్టి వెంకటరావు, అప్పికొండ సత్యనారాయణ, ఉత్సవ కమిటీ ప్రతినిధులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



బంగారమ్మపాలెం సీతారామాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠా మహోత్సవం

నేడు14 గ్రామాల్లో రామచంద్రమ్మ ఉత్సవం



పరవాడ : వాడచీపురుపల్లి, నాయుడుపాలెం పంచాయతీల పరిధిలోని పద్నాలుగు గ్రామాల ఆరాధ్య దేవత రామచంద్రమ్మ అమ్మవారి ఉత్సవాలను ఆదివారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు పర్యవేక్షణలో భారీఏర్పాట్లు చేపడుతున్నారు. గ్రామంలో విద్యుద్దీపాలంకరణ చేపట్టారు. ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారు సైతం ఈ వేడుకకు స్వగ్రామాలకు తరలి వస్తుండడంతో ఎటుచూసినా కోలాహల వాతావరణం నెలకొంది. ఉత్సవాల సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాల స్థాయి బాల్ బ్యాడ్మింటన్, షటిల్ పోటీలు, జిల్లాస్థాయి కోలాటం పోటీలు, వాలీబాల్ పోటీలు ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం అనుపోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఆ రోజు తెల్లవారుజాము నాలుగు గంట నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు.

సమస్యల పరిష్కారానికే సమన్వయ కమిటీ సమావేశం

- మండల ప్రత్యేకాధికారిణి లక్ష్మీసుభాషిణి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారిణి లక్ష్మీసుభాషిణి

కశింకోట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : క్షేత్ర స్థాయిలో సమస్యలు పరిష్కరించేందుకే ప్రతి శనివారం మండల సమన్వయ కమిటీ సమావేశాలను నిర్వహిస్తున్నట్టు మండల ప్రత్యేకాధికారిణి వి.లక్ష్మీసుభాషిణి తెలిపారు. ఇందులో భాగంగా ఇక్కడ ఏర్పాటైన సమావేశంలో ఆమె మాట్లాడారు. భూ వివాదాలు, భూ సమస్యలు తదితర అంశాలపై పోలీసులకు అందిన ఫిర్యాదులను పరిశీలించి ఇరువర్గాలకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ విధంగా ఈ వారంలో నాలుగు ఫిర్యాదులు అందాయని వాటిలో కశింకోటకు చెందిన ఒక కేసు కోర్టులో ఉందని మరో రెండు భూ సమస్యలపై విచారణ చేసిన తరువాత పరిష్కార మార్గం చూపుతామన్నారు. మరో కేసు బయ్యవరానికి చెందిన భూ సమస్య పరిష్కారం చూపాలని కోరుతూ ఫిర్యాదు అందిందని తెలిపారు. ఇరువర్గాలను పిలిచి మాట్లాడి వీలైనంత త్వరలో పరిష్కార మార్గం చూపుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎ.శ్రీనివాసరావు, ఎంపీడీవో వంగలపూడి వెంకట రవి కుమార్, సీఐ అల్లు స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలకు సన్నాహాలు



వేడుకల బుక్‌లెట్‌లను ఆవిష్కరిస్తున్న సంఘం ప్రతినిధులు


అనకాపల్లి టౌన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : స్థానిక విజయరామరాజుపేట అండర్ బ్రిడ్జి సమీపంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరా.దన, మహాశివరాత్రి మహోత్సవాలకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందుకు సంబంధించిన బుక్‌లెట్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా వీరబ్రహ్మేంద్రస్వామి రథం ఆలయం నుంచి బయల్దేరి పురవీధుల గుండా ఊరేగింపుగా నిదానందొడ్డిలోని కామాక్షిదేవి అమ్మవారి ఆలయానికి చేరుకుంటుందన్నారు. అనంతరం అక్కడ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ కల్యాణ జరుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్స్ సంఘం శాశ్వత గౌరవాధ్యక్షుడు కోసూరి మన్మథరావు, సంఘం నూతన అధ్యక్షుడు కోరుకొండ వెంకటరావు, ప్రధాన కార్యదర్శి సింహాద్రి కోటేశ్వరరావు, కోశాధికారి తుంపాల సతీష్, కమిటీ సభ్యులు, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బొంకులదిబ్బ వీధి గుండా భారీ వాహనాలు నిషేధం

- సంతబయలు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్





పోలీసులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు

పరవాడ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి మండల పరిషత్ కార్యాలయ జంక్షన్ నుంచి పరవాడ బొంకుల దిబ్బవీధి గుండా భారీ వాహనాల రాకపోకలను ఎట్టకేలకు పోలీసు అధికారులు నిషేధించారు. ఈ మేరకు శనివారం సంతబయలు వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. మునగపాక మండలం వెంకటాపురంలో గల ఓ పరిశ్రమకు ముడిసరుకు రవాణా చేసే భారీ వాహనాలు పరవాడ సంతబయలు నుంచి బొంకుల దిబ్బవీధి గుండా మండల పరిషత్ జంక్షన్ మీదుగా రాకపోకలు సాగించేవి. ఈ కారణంగా స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ప్రమాదాలు కూడా జరిగేవి. అలాగే ట్రాఫిక్ సమస్యలు తలెత్తేది. దీంతో ఇటీవల 'పరవాడ వాసులకు దినదిన గండం' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి' కథనాన్ని ప్రచురించింది. దీనిపై పోలీసు అధికారులు స్పందించి భారీ వాహనాలు సంతబయలు నుంచి సినిమాహాల్ జంక్షన్ గుండా రాకపోకలు సాగించేలా చర్యలు చేపట్టారు. ఇకపై బొంకుల దిబ్బవీధి గుండా భారీ వాహనాలకు అనుమతి లేదని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

ఒత్తిడికి గురికాకుండా చదవండి

- డీఈవో గిడ్డి అప్పారావునాయుడు
- టెన్త్ విద్యార్థుల ఇళ్లకు వెళ్లి అభ్యాసనపై ఆరా



మలునాయుడుపాలెంలో టెన్త్ విద్యార్థిని ఇంటికి వెళ్లి చదువుతున్న తీరుపై ఆరా తీస్తున్న డీఈవో అప్పారావునాయుడు



మలునాయుడుపాలెంలో వసతి గృహాన్ని పరిశీలిస్తున్న డీఈవో

సబ్బవరం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఒత్తిడిగా గురికాకుండా చదవాలని జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావునాయుడు సూచించారు. మండలంలోని మలునాయుడుపాలెం గ్రామంలో శనివారం రాత్రి పదవ తరగతి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారు ఎలా చదువుతున్నదీ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి అనేది విద్యార్థులకు కీలకమని, ప్రణాళికతో చదివితే సత్ఫలితాలు వస్తాయన్నారు. అలాగే బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి వారి పఠనా సామర్థ్యాన్ని పరీక్షించారు. ఎటువంటి సందేహాలు ఉన్నా ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంఈవోలు లక్ష్మణరావు, రవీంద్రబాబు, స్థానిక జడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఎల్. సాంబమూర్తి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్స్‌కు జిల్లాలో 3793 మంది హాజరు

అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో శనివారం జరిగిన ఇంటర్మీడియట్ ప్రాక్టికల్‌కు ఉదయం, మధ్యాహ్నం కలిపి మొత్తం 3793 మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారిణి సుజాత తెలిపారు. 101 మంది గైర్హాజరయ్యారన్నారు. ఉదయం జరిగిన పరీక్షకు 2087 మంది హాజరు కావాల్సి ఉండగా, 2023 మంది విచ్చేశారన్నారు. మధ్యాహ్నం 1807 మందికి 1770 మంది హాజరయ్యారని వివరించారు. పక్కా ఏర్పాట్ల నడుమ ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

నేడు తాళ్లపాలెంలో కంటి వైద్యశిబిరం

కశింకోట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : తాళ్లపాలెం రామాలయం వద్ద శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్టు టీడీపీ మండల అధ్యక్షుడు కాయల మురళీ తెలిపారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు జరగనున్న ఈ శిబిరంలో కంటి సంబంధిత వ్యాధులున్నవారు పరీక్షలు చేయించుకోవాల్సిందిగా ఆయన కోరారు.



కొయ్యూరులో క్రాష్ వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీవో, జేఈ


అనంతగిరి: పాఠశాలలోని క్లోరినేషన్‌పై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో

వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

క్రాష్ ప్రోగ్రాం ప్రారంభం

చింతపల్లి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సీపీడబ్ల్యూ పథకం పైపులైన్ల లీకేజీలు పూడ్చినట్టు స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ జి. కరుణ తెలిపారు. శనివారం ఈ పైపులైన్లను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చింతపల్లి ప్రజలకు సీపీడబ్ల్యూ పథకం ద్వారా పూర్తి స్థాయిలో నీటి సరఫరాకు అవసరమైన ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. సాయినగర్ ప్రాంతంలో కొత్తపైపు ఏర్పాటు చేశామన్నారు. ఆదివారం నుంచి సాయినగర్ ప్రజలకు నీటి సరఫరా జరుగుతుందన్నారు. పంచాయతీ నిధులతో అదనపు మంచి నీటి పథకాలను ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. రానున్న వేసవిలో అవసరమైతే ప్రత్యేక ట్యాంక్‌ల ద్వారా నీటి సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దురియా పుష్పలత, ఏఈఈ గడుతూరి స్వర్ణలత పాల్గొన్నారు.

కొయ్యూరు: గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా బోరు మరమ్మతులకు ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి మెకానిక్‌లను పంపిస్తున్నట్టు స్థానిక ఎంపీడీవో ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ సాయి తెలిపారు. శనివారం ఈప్రత్యేక వాహనాన్ని ఎంపీడీవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని 33 పంచాయతీల 158 గ్రామాల్లో రక్షితపథకాలు, బోర్లు మరమ్మతులు చేయనున్నట్టు వివరించారు.

చింతపల్లి: వేసవిలో నీటి ఎద్దడి నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు ఎంపీడీవో యూఎస్‌వీ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం క్రాష్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 17 పంచాయతీల పరిధిలో 484 బోర్‌వెల్స్ ఉన్నాయని, వీటిలో 24 బోర్‌వెల్స్ మరమ్మతులకు గురైనట్టు కార్యదర్శిలు నివేదిక ఇచ్చారన్నారు. టెక్నికల్ సిబ్బందిని పంపించి బాగు చేసేందుకు ఏర్పాటు చేశామన్నారు. రక్షిత మంచి నీటి పథకాల పనితీరు మెరుగుపరచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ గడుతూరి స్వర్ణలత, కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.


చింతపల్లిలో పైపులైన్‌ను పరిశీలిస్తున్న డీఈఈ కరుణ

తాగునీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ తప్పనిసరి

అనంతగిరి: మండలంలోని ఆశ్రమ, ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు క్లోరినేషన్ చేసిన తరువాతనే తాగునీటిని సరఫరా చేయాని ఎంపీడీవో ఏవీవీ కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని బాలికల-1 పాఠశాలలో మంచినీటి ట్యాంకును పరిశీలించి, దగ్గరుండి క్లోరినేషన్ చేయించి అవగాహన కల్పించారు. రెండువారాలకు ఒకసారి క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. అనంతరం చెత్తసంపద కేంద్రాలను పునఃప్రారంభించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ సంధ్య, గ్రీన్ అంబాసిడర్లు రవి, అప్పలు, సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా బోధన

సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ స్వామినాయుడు

అనంతగిరి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయుల బోధన ఉండాలని సమగ్రశిక్ష అడిషల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ స్వామినాయుడు సూచించారు.. మండలంలోని చిలకలగెడ్డ, శివలింగపురం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులతో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. డి, సి గ్రేడులు కాకుండా ఏ, బి గ్రేడ్లు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రతి అంశాలను కచ్చితంగా అమలు చేయాలని, ప్రణాళికలబద్ధంగా బోధిస్తే.. విద్యార్థుల్లో మార్పు వస్తోందని అభిప్రాయపడ్డారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు మనోధైర్యం నింపాలని, ఆరోగ్యసూత్రలను పాటించేలా జాగ్రత్త వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలోని చిలకలగెడ్డ హెచ్‌ఎం సైమన్, సీఆర్పీలు గణేశ్‌బాబు, తదితరులు ఉన్నారు.



ఉపాధ్యాయులకు సూచనలు ఇస్తున్న స్వామినాయుడు

ధారాలమ్మ హుండీ ఆదాయం రూ.3.86 లక్షలు

సీలేరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక ధారాలమ్మఆలయ హుండీ ఆదాయం రూ.3,86 లక్షల వచ్చినట్టు ఈవో సాంబశివరావు తెలిపారు. శనివారం హుండీని అధికారులు లెక్కించారు. ఈ మేరకు హుండీలో రూ. 3,86,770 నగదు, 33 గ్రాముల బంగారం, 876 గ్రాముల వెండి భక్తులు సమర్పించినట్టు చెపాపరు.

అమ్మవారి దర్శించిన అసిస్టెంట్ కమిషనర్

స్థానికధారాలమ్మ అమ్మవారిని శనివారం దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధారాణి దర్శించుకున్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె తొలిసారిగా ఆలయానికి వచ్చారు. అర్చకులు నారాయణస్వామి ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆమెతో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆలయ పరిసరాలు, భక్తులకు అందుబాటులోనున్న సదుపాయాలను పరిశీలించారు. భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో సాంబశిబరావు, అధికారులు రామకృష్ణ, తేజ, సిద్ధాంతి ప్రసాద్ పాల్గొన్నారు.


హుండీ లెక్కిస్తున్న దేవదాయ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు

18, 19 తేదీల్లో రక్తదాన శిబిరాలు

పాడేరురూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): అల్లూరి జిల్లా చింతూరు, రంపచోడవరం డివిజన్ కేంద్రాల్లో ఈ నెల 18, 19వ తేదీలలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రక్తదాన శిబిరాలను విజయవంతం చేయాలని సొసైటీ ప్రాడేరు బ్రాంచి ప్రతినిధులు కోరారు. రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు, కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్, జేసీ అభిషేక్ గౌడ ఆదేశాల మేరకు ఈ నెల 18న రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో, 19న చింతూరు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ సహకారంతో రక్తదాన శిబిరాలను నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఆ ప్రాంతాల యువకులు, ఔత్సాహికులు హాజరై శిబిరాలను విజయవంతం చేయాలని సొసైటీ ప్రధాన కార్యదర్శి జి.గౌరీశంకరరావు, బొర్రా నాగరాజు కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అరకులోయ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): నూతన విద్యుత్ స్తంభాలు వేస్తున్నందున ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు పాడేరు ఎలక్ట్రికల్ డివిజన్ ఏఈఈ ఎవీఎస్‌ఎం అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. అరకులోయ, పాణిరంగిణి, ఎండపల్లివలస, రవ్వలగుడ, అరకు సంతబయలు ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

అథ్లెటిక్స్ క్రీడాకారునికి అభినందన


గిరిజన క్రీడాకారుడు ప్రసాదుని అభినందిస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీవో, ఎంఈవో తదితరులు

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : రాజస్థాన్ రాష్ట్రం అళ్వార్‌లో నిర్వహించిన 44వ నేషనల్ మాస్టర్స్ వెటరన్ అథ్లెటిక్స్ పోటీలో సత్తా చాటిన మండలంలోని పెదగూడ పంచాయతీ జర్రిపడ గ్రామానికి చెందిన కుర్తాడి ప్రసాదుకు శనివారం అభినందన సభ జరిగింది. 800, 400, 1500 మీటర్ల పరుగులో వెండి, రెండు కాంస్య పతకాలు సాధించిన ప్రసాదును ఇన్‌చార్జి ఎంపీడీవో సూర్యనారాయణ మూర్తి, ఎంఈవో కృష్ణమూర్తి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వి.రమేశ్ తదితరులు అభినందించారు. మారుమూల గిరిజన గ్రామానికి చెందిన ప్రసాదు అంతర్జాతీయ స్థాయిలో పతకాలను సాధించడం గర్వకారణమన్నారు. మరిన్ని పతకాలతో మన్యానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

పాఠశాల జోలికి వస్తే ఖబడ్దార్


కిత్తుకొండ ఎంపీపీఎస్ పాఠశాల ఎదుట నిరసన తెలుపుతున్న విద్యాకమిటీ సభ్యులు, విద్యార్థులు

పెదబయలు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): తమ గ్రామంలోని పాఠశాలను తరలిస్తే సహించేదిలేదని మండలంలోని కిత్తుకొండ గ్రామస్థులు హెచ్చరించారు. శనివారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో విద్యా కమిటీ చైర్మన్ బొండా రమేశ్‌బాబు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రమేశ్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం రేషనలైజేషన్ పేరుతో గ్రామాల్లోని పాఠశాలలను మూసివేయాలని చూడడం సరికాదన్నారు. గిరిజన ప్రాంతంలో ప్రాథమిక విద్యను విచ్ఛిన్నం చేసేందుకు జీవో 177 తెరపైకి తీసుకువచ్చారన్నారు. పాఠశాలల్లో 3,4,5 విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఉన్నత పాఠశాలల్లో చేర్పించాలని ఆదేశాలు జారీ ని వ్యతిరేకిస్తున్నామన్నారు. 177 జీవో అమలైతే 32 గ్రామాల్లో పాఠశాలలు మూతపడతాయని ఆందోళన వ్యక్తంచేశారు. గిరిజన చిన్నారులు విద్యను దూరం చేయవద్దని వాపోయారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నేత సన్నిబాబు, సీతగుంట ఎంపీటీసీ సభ్యుడు బొంజుబాబు, పెసా కమిటీ ఉపాధ్యక్షుడు ఆనందరావు, విద్యా కమిటీ వైస్ చైర్మన్ జానకమ్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికకు ఏర్పాట్లు

కొయ్యూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి ఈ నెల 27వతేదీన జరగనున్న ఎన్నికలకు వీలుగా ఏర్పాట్లు చేశామని స్థానిక తహసీల్దారు ఎస్‌ఎల్‌వీ ప్రసాద్ తెలిపారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలో పోలింగ్ బూత్ 89 పరిధిలోని రాజేంద్రపాలెం గవర్నమెంట్ ఎలిమెంటరీ పాఠశాల భవనంలో రెండు గదుల్లో ఏర్పాట్లు చేస్తున్నట్టు వివరించారు. పోలింగ్‌కు నిర్వహణకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా సెక్టోరియల్ అధికారిగా నియమించిన గృహ నిర్మాణ శాఖ పీడీ బాబుతో పాటు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అవసరమైన ఏర్పాట్లుకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ఈ ఎన్నికకు గానూ మండలంలో 161 మంది ఓటుహక్కు వినియోగించుకోనున్నారన్నారు.

ప్రతి మంగళవారం రెవెన్యూ సమస్యలపై అర్జీలు స్వీకరణ

జి.మాడుగుల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సమస్యలపై ప్రతి మంగళవారం స్థానిక కార్యాలయంలో అర్జీల స్వీకరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ జి.రాజ్‌కుమార్ (ఫ్ఏసీ) తెలిపారు. మండలంలోని ప్రజలు ఆరోజు అర్జీలు అందించాలన్నారు.ఆన్‌లైన్‌లో నమోదు చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

వాహన చోదకులు అప్రమత్తం


రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీ

పాడేరురూరల్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): వాహన డ్రైవర్లు విధిగా డ్రైవింగ్ లైసెన్స్‌లు కలిగి ఉండటంతో పాటు వాహనాలను నడిపే సమయంలో అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ కోడి వాసు కోరారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలు ముగింపు సందర్భంగా శనివారం హుకుంపేట ఆర్టీవో కార్యాలయం నుంచి పాడేరు వరకు భారీ ఆటో ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ వాహనదారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే నిండు ప్రాణాలు పోయే ప్రమాదం ఉందన్నారు. లైసెన్స్ లేని డ్రైవర్ చేతిలో వాహన ప్రమాదం జరిగితే చర్యలు మరింత కఠినంగా ఉంటాయని వివరించారు. ప్రయాణికులను తరలించే జీపు, ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను తరలించవద్దని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రైవేటు వాహనదారులు, డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రమదానంతో రహదారి పనులు


రహదారి మరమ్మతు పనులు చేపడుతున్న కుంబిడిసింగి గిరిజనులు

జి.మాడుగుల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కుంబిడిసింగి పంచాయతీ గ్రామస్థులు శనివారం శ్రమదానంతో రహదారి మరమ్మతు పనులు చేపట్టారు. రహదారి అభివృద్ధి చేయక రాకపోకలకు ఇబ్బంది పడుతున్నట్టు ఆ గ్రామ గిరిజనులు వాపోయారు. అధికారులు, పాలకులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి తమ గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించాలని కోరారు.

వృద్ధులకు రగ్గులు పంపిణీ


చింతగొందిలో వృద్ధులకు రగ్గులందిస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు

పాడేరురూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): రెడ్ క్రాస్ సొసైటీ పాడేరు బ్రాంచి ఆధ్వర్యంలో మండలంలోని ఇరడాపల్లి పంచాయతీ చింతగొంది గ్రామంలో శనివారం 40 మంది పీవీటీజీ వృద్ధులకు రగ్గులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ జిల్లా కార్యదర్శి జి.గౌరీ శంకరరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో విశేష సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, బాల్య వివాహాలను చేయరాదని ప్రజలకు అవగాహన కల్పించారు. తమ సొసైటీ ద్వారా నేత్ర వైద్యం, గ్రహణ మొర్రి తదితర వ్యాధులకు ఉచిత వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కోశాధికారి సూర్యారావు, సభ్యులు జయలక్ష్మి, మర్ల మణి, జిల్లా కో-ఆర్డినేటర్ లోహితాస్ పాల్గొన్నారు.

'ఈ- శ్రమ్'లో నమోదు చేసుకుంటే పథకాలు

పాడేరురూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అసంఘటితరంగ కార్మికులంతా ఈ- శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకొని సామాజిక భద్రతతో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను పొందాలని జిల్లా కార్మిక శాఖాధికారి టి.సుజాత కోరారు. ఈ శ్రమ్‌లో నమోదు చేసుకున్న వారికి 12 అంకెల గుర్తింపుకార్డు యూనివర్సల్ ఎకౌంట్ నంబరు (యూఏఎన్)కేటాయిస్తామన్నారు. ఈ కార్డుతో కార్మికులకు బీమా వర్తిస్తుందన్నారు. ప్రమాద వశాత్తు మరణించినా, పూర్తిగా అంగవైకల్యానికి గురైన రూ. 2 లక్షల బీమా సౌకర్యం కలుగుతుందన్నారు. 16 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు కలిగిన వారు, ఆదాయపు పన్ను చెల్లించనివారు, ఈపీఎఫ్, ఈఎస్‌ఐ సదుపాయం లేనివారు ఈ పథకానికి అర్హులన్నారు.


జిల్లా కార్మిక శాఖాధికారి సుజాత


పెసా శిక్షణకు హాజరైన వారితో ఎంపీడీవో, ట్రైనర్స్

పెసా చట్టంతో షెడ్యూల్ తెగల అభివృద్ధి

పాడేరురూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): షెడ్యూల్డ్ తెగల సాంస్కృతిక, పాలనా సంప్రదాయాలకు అనుగుణంగా పంచాయతీ రాజ్ వ్యవస్థకు అనుగుణంగా రూపొందించిన పెసా చట్టంపై ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎంపీపీ సొనారి రత్నకుమారి కోరారు. ఎంపీడీవో ఎస్.డేవిడ్‌రాజు ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీవో, వెలుగు కార్యాలయాల్లో పెసా కమిటీల ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ పెసా చట్టాన్ని గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత కమిటీలపై ఉందన్నారు. ప్రభుత్వ పథకాలు ఆదివాసీలకు పూర్తి స్థాయిలో అందించాలని కోరారు. అనంతరం ఎంపీడీవో ఎస్.డేవిడ్‌రాజు మాట్లాడుతూ గిరిజనుల స్వపరిపాలనకు పెసా కమిటీలది కీలక పాత్ర అన్నారు. ఈ శిక్షణను మండలంలో ఈనెల 27వ తేదీ వరకు అందిస్తామన్నారు. ఈ శిక్షణలో 1,869 మంది శిక్షణ పొందుతారన్నారు. వీరికి ఈ చట్టం పరిధిలో ఏడు అంశాలను వివరించేందుకు సామర్లకోటకు చెందిన ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ పి.చంద్రశేఖర్, మాస్టర్ ట్రైనర్ వి.చిన్ని, నాగేశ్వరరావు, విజయబాబు, సత్యనారాయణ, కాసు, ప్రవీణ్‌కుమార్, మనోహర్, సుధాకర్, అశోక్‌లు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యురాలు, ఎం పీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, పెసాకమిటీ ప్రతినిధులు 200 మంది, ఈవోపీఆర్‌ఆర్‌డీరమేశ్ పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణలో మోదకొండమ్మ ఆలయాన్ని మినహాయించాలి


సబ్ కలెక్టర్‌కు సమస్య వివరిస్తున్న ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు తదితరులు

పాడేరురూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పాడేరు పట్టణంలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో మోదకొండమ్మ ఆలయానికి ఎటువంటి నష్టం వాటిళ్ల చూడాలని ఆలయ కమిటీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే ఎం.విశ్వేశ్వరరాజు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు శనివారం సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, టౌన్ ప్లానింగ్ అధికారులను కలిసి కోరారు. జిల్లా కేంద్రంగా మారిన తరువాత పట్టణంలో పెరిగిన ట్రాఫిక్ సమస్య నియం త్రణకు ప్రధాన రహదారులు విస్తరణ చేపడుతున్నారు. ఆక్రమణలు, షాపులును తొలగిస్తున్నారు. అందులో భాగంగా మోదకొండమ్మ ఆలయం కొంత భాగం తొలగించే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఆలయానికి ఎటువంటి నష్టం కలుగ కుండా చూడాలని సబ్ కలెక్టర్‌ను కోరారు. ఆయన సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిల్లు కోటిబాబు, సల్లా రామకృష్ణ, ధన్నేటిపలాసి రాము, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కుల, మత రహిత సమాజంతోనే భవిష్యత్తు

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కుల, మత రహిత సమాజంతోనే భవిష్యత్తు సాధ్యమంటూ అరకు వ్యాలీకి చెందిన విశ్వం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యూనివర్స్ వినూత్న రీతిలో శనివారం జరిగిన వారపు సంతలో ప్రచారం చేపట్టారు. సైన్స్ సంస్కృతిని ప్రభుత్వాలు అభివృద్ధి చేయాలంటూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్స్‌మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రజలను చైతన్యవంతులుగా చేసేందుకు గిరిజన ప్రాంతంలో జరిగే వారపు సంతల్లో ప్రచారం చేస్తున్నట్టు చెప్పారు. ఓటు హక్కు, దాని విలువ, కుల, మతాలు లేకుండా రద్దు, మహిళలను రక్షణ తదితర అంశాలను వివరిస్తున్నట్టు చెప్పారు. ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



వారపు సంతలో ప్రచారం చేస్తున్న యూనివర్స్

విద్యా ప్రమాణాల మెరుగుకు కృషి : డీఈవో

అరకులోయ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యా శాఖాధికారి బ్రహ్మజీ అన్నారు. శనివారం మండలంలోని రవ్వలగుడలో ఆరు స్కూల్ కాంప్లెక్స్‌ల ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్కూల్ కాంప్లెక్సుల్లో అవగాహన పెంచుకున్న టీచర్లు బోధన సమయంలో వివరించాలన్నారు. స్కూల్ కాంప్లెక్సు సమావేశానికి శతశాతం ఉపాధ్యాయులు హాజరుకావడంతో వారిని డీఈవో బ్రహ్మజీ అభినందించారు. స్కూల్‌కాంపెక్స్ పరిధిలో నెలలో ప్రతీ మూడో శనివారం ఒక పూట జరిగే సమావేశం ప్రాధాన్యత, విద్యా శాఖ లక్ష్యాలు, కమిషనరేట్ నుంచి వర్చువల్‌లో బోధించే అంశాలను వివరించారు. ఈ సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం హెచ్‌పీ. కెందూ, అరకులోయ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మోహన్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఈవో బ్రహ్మజీ

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం: డీఆర్‌వో

పాడేరురూరల్, ఫి బ్రవరి 15(ఆంధ్రజ్యోతి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.పద్మలత అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో పరిశుభ్రత చర్యలు చేపట్టిన అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలన్నారు. కలెక్టరేట్‌లో పరిసరాలను పరిశుభ్రం చేసి తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరు చేసి డస్ట్‌బీన్‌లో వేశారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్రపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్‌వో పి.గోవిందరాజులు, డివిజనల్ పీఆర్‌వో పండు రాములు, డీపీఆర్‌వో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.టీఎస్.రసూల్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టారు. అధ్యాపకులు బి.రమేశ్‌బాబు, జానకీరామ్, గౌరీ శంకరరావు,అచ్యుత్, కోటేశ్వరరావు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కళాశాల ప్రాంగణంలో చెత్తను తొలగించి మొక్కలు నాటారు.

అనంతగిరి: మండల కేంద్రంలోని పర్యాటకశాఖ ఆధ్వర్యంలోని హరిత యూనిట్ సిబ్బంది పరిసరాలను పరిశుభ్రం చేశారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా యూనిట్ మేనేజర్, సూపర్‌వైజర్ బద్రీ, సతీశ్ ఆధ్వర్యంలో పరిసరాలను శుభ్రం చేశారు. స్వచ్ఛ ఆంధ్రపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

చింతపల్లి: మండల పరిషత్ కార్యాలయం, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, రెవెన్యూ కార్యాలయాలను ఉద్యోగులు బూజులు దులిపి, పరిసరాల్లో చెత్తను తొలగించారు. ఎంపీడీవో యూఎస్‌వీ శ్రీనివాసరావు, ఏడీఆర్ ఆళ్ల అప్పలస్వామి, తహసీల్దార్ రవి కుమార్ పాల్గొన్నారు.. అనంతరం పంచాయతీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్తను సేకరించి సంపద కేంద్రానికి తరలించారు. కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: గ్రామాల్లో రక్షిత మంచి నీటి పథకాలను క్లోరినేషన్ చేయించాలని స్థానిక ఎంపీడీవో వై. ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాలలోనున్న రక్షిత పథకం ట్యాంక్‌ని క్లోరినేషన్ చేయించారు. గృహాల నుంచి తడి, పొడి చెత్తను సేకరించారు. ఈసందర్భంగాఎంపీడీవో మాట్లాడుతూ క్లోరినేషన్‌తో నీటి వల్ల కలిగే వ్యాధులను అరికట్టవచ్చునన్నారు. గృహాల్లో భద్రపర్చిన తడి, పొడి చెత్తను ప్రజలు ప్రతి రోజు కార్మికులకు అప్పగించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. సంపద కేంద్రంలో వర్మికంపోస్టు ఎరువును ఉత్పత్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్‌డీ పాపారావు, పల్లవి పాల్గొన్నారు.


జి. మాడుగుల: నీటి పథకం ట్యాంక్ క్లోరినేషన్ చేయిస్తున్న దృశ్యం


పరిసరాల శుభ్రతపై కలెక్టరేట్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది

జెన్‌కో ఇంజనీరింగ్ అధికారుల శ్రమదానం

సీలేరు: సీలేరులో జెన్‌కో స్థానిక జెన్‌కో ఎస్ఈ (సివిల్) చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అధికారులు శ్రమదానం చేశారు. జెన్‌కో కాలనీ, క్రాస్‌రోడ్లు, జడ్పీ పాఠశాల ఎదురుగానున్న మైదానంలోనున్న చెత్తను సేకరించి సంపద కేంద్రానికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఈఈలు శ్రీనివాస్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, ఏడీఈలు దుర్గా శ్రీనివాస్, అప్పలనాయుడు, ఏఈఈ సురేశ్, ఇంజనీర్లు, కార్మికులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.


చెత్తను సేకరిస్తున్న జెన్‌కో ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డి, అధికారులు



తహసీల్దార్ కార్యాలయంలో వినతులు స్వీకరిస్తున్న ఆర్డీవో రమణ

భూ సమస్యల పరిష్కారానికి కృషి: ఆర్డీవో

గొలుగొండ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): భూ సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి చేస్తున్నామని నర్సీపట్నం ఆర్డీవో వీవీ.రమణ తెలిపారు. మండల రెవెన్యూ కార్యాలయంలో శనివారం వినతులు స్వీకరించారు. పప్పుశెట్టిపాలెం గ్రామ రెవెన్యూలో నిర్వహించిన రీ సర్వేలో అనేక తప్పులు దొర్లాయని రైతులు వినతిపత్రం అందించారు. రెవెన్యూ గ్రామంలో రీ సర్వే నిర్వహించి అర్హులకు నాయం చేయాలని కోరారు. రెవెన్యూ రికార్డుల్లో ఆన్‌లైన్‌లో పేర్లను ఉన్న తొలగించారని తెలిపారు. వీటిని పరిశీలించిన తగిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సమన్వయంతోనే తగాదాల పరిష్కారం

▸▸ మండల ప్రత్యేకాధికారి రామ్మోహనరావు



రైతులతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి రామ్మోహనరావు

మాకవరపాలెం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): చిన్న చిన్న భూ తగాదాలను పరిష్కరించడానికే మండల స్థాయి సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నట్టు మండల ప్రత్యేకాధికారి రామ్మోహనరావు చెప్పారు. మండల రెవెన్యూ కార్యాలయంలో శనివారం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పైడిపాల గ్రామంలో భూ తగాదా విషయమై స్పందనలో ఫిర్యాదు చేసిన ఇరువర్గాల రైతులతో మాట్లాడారు. అధికారులు గ్రామానికి వచ్చి ఈ సమస్యను పరిష్కరిస్తారని చెప్పారు. అలాగే మరికొన్ని గ్రామాల నుంచి స్పందనకు వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతామహాలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అజ్ఞాత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండండి

▸▸ నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

గొలుగొండ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): అజ్ఞాత వ్యక్తుల పట్ల విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలని నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు సూచించారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థినులు తల్లిదండ్రులను మాత్రమే అన్ని విధాలా నమ్మాలని సూచించారు. ఎవరైనా ప్రలోభాలు పెడితే ఏమాత్రం నమ్మవద్దని చెప్పారు. అలాగే సమస్యలు ఎదురైతే తక్షణమే ప్రిన్సిపాల్, హెచ్‌ఎంకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. విద్యా పరంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ రామారావు, ప్రిన్సిపాల్ సుధ, తదితరులు పాల్గొన్నారు.

సంత స్థలం ఆక్రమణపై వివాదం



సంత నిర్మహణ స్థలంలో ఇరు వర్గాల ఘర్షణ

గొలుగొండ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జోగంపేటలో సంత నిర్వహణ స్థల విషయమై ఇరు వర్గాల మధ్య వివాదం తలెత్తింది. స్థలం తమదంటే తమదని శుక్రవారం సాయంత్రం ఘర్షణ పడ్డారు. దీంతో ఓ వర్గం వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మండలంలోని 14 గ్రామాలకు ప్రధాన జంక్షన్ జోగంపేటను ఆనుకుని వారపు సంత నిర్వహణకు పాతమల్లంపేట రెవెన్యూలో 474 సర్వే నబరులో 2.93 ఎకరాల ప్రభుత్వ భూమిని వారపు సంత కోసం కేటాయించారు. దీంతో ఆ స్థలంలో కొంతవరకు పలువురు ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టారు. అదే స్థలంలో రెండు సెంట్లు భూమి తమదంటే తమదని గొలుగొండ వార్డు సభ్యుడు ఆర్.శ్రీనివాసు, పాతమల్లంపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ మామ గెడ్డం నానాజీ గొడవ పడ్డారు. అయితే పాత మల్లంపేట టీడీపీ నేతకు రెవెన్యూ అధికారులు 2005లో ఎల్‌పీసీ మంజూరు చేశారని సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి బంధువు నానాజీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్‌ఐ రామారావు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాలను పోలీస్ స్టేషన్‌కు రావాలని సూచించారు.

మెయిన్ రోడ్డుపై మురుగునీరు

▸▸ పూడుకుపోయిన డ్రైనేజీ



మెయిన్ రోడ్డుపై పారుతున్న మురుగునీరు... పూడుకుపోయిన కాలువ

చోడవరం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో ఎస్ఎస్ షాపింగ్‌మాల్ వద్ద మురుగునీరు పారుతోంది. మెయిన్ రోడ్డు దుకాణాల ముందున్న డ్రైనేజీ పూడుకుపోవడంతో మురుగునీరు బయటకు పోయేదారిలేక రహదారిపైకి వచ్చేస్తున్నది. దీంతో వాహనదారులు, పాదచారులను తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి ఈ సమస్య పరిష్కారానికి తక్షణమే తగిన చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

వీధి కుక్కల బెడద తగ్గించే మార్గం చూడండి

కుక్కకాటు బాధితుల పరిస్థితి దయనీయం

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మందుల కొరతపై నిలదీత

మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల ధ్వజం



సమావేశంలో కుక్కల బెడద గురించి వివరిస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు

చోడవరం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): 'మా పంచాయతీల్లో వీధి కుక్కల బెడద చాలా ఎక్కువగా ఉంది. కుక్క కాటు బాధితులు చాలా మంది ఉంటున్నారు. మీరేమో కుక్కలను చంపడానికి వీల్లేదని చెబుతున్నారు వీధి కుక్కల విషయంలో అధికారులే ఏదో చర్యలు చేపట్టాలి' అని సభ్యులు స్పష్టం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గాడి కాసు అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో తొలుత పట్టణానికి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు గూనూరు ధనలక్ష్మి మాట్లాడుతూ పంచాయతీలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని, తరచూ చిన్న పిల్లలను కుక్కలు కరవడం, తాము ఆసుపత్రులకు పంపించడం సర్వసాధారణమైపోయిందని తెలిపారు. పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లినా స్పందన ఉండడం లేదన్నారు. దీనిపై స్పందించిన రాయపురాజుపేట, వెంకన్నపాలెం సర్పంచ్‌లు బొడ్డేడ రామునాయుడు, మొల్లి ఈశ్వరరావులతో పాటు ఇతర పంచాయతీ సర్పంచ్‌లు సైతం గళం కలిపారు. ఈ సమస్య అన్ని పంచాయతీల్లో ఉందని, దీనికి అధికారులే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై ఈవోపీఆర్‌డీ మహేశ్ స్పందిస్తూ కుక్కలను చంపకూడదని, వాటిని పట్టుకుని దూరంగా వదిలేసే విధంగా సర్పంచ్‌లు నిర్ణయం తీసుకోవచ్చని చెప్పారు. కానీ ఒక్కో కుక్కను పట్టుకునేందుకు రూ.200 చార్జి అడుగుతున్నారని, ఇది పంచాయతీలకు భారంగానే ఉంటుందని తెలిపారు. చోడవరం పట్టణంలో భారీగా కుక్కలు ఉన్నాయని, ఇక్కడ కూడా కుక్కలను పట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నా ఆర్థిక భారం వల్ల ఏం చేయాలో అర్థం కావడం లేదన్నారు. అయితే గ్రామాల్లో పంచాయతీ సర్పంచ్, అధికారులు కుక్కలను హతమార్చకుండా ప్రత్యామ్నాయ మార్గంలో వాటి బెడద తగ్గించేందుకు చర్యలు తీసుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నొప్పి నివారణ ఇంజక్షన్లు కూడా ఉండడం లేదని, బయట కొనుక్కోమని చెబుతున్నారని రాయపురాజుపేట సర్పంచ్ రామునాయుడు వైద్యాధికారిని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన ఆమె, కమ్యూనిటీ ఆసుపత్రిలో కొన్ని రకాల మందులు స్టాకు అయిన వెంటనే మళ్లీ ఆ స్టాకు వచ్చే వరకూ సమయం పడుతుందన్నారు. స్టాకు వచ్చేలోగా తాము బయట కొనేందుకు కూడా అవకాశం ఉండదని, ప్రభుత్వం మార్గదర్శకాలు అలా ఉన్నాయని, తామేం చేయలేమని స్పష్టం చేశారు. స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేయడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అంకుపాలెం సర్పంచ్ చందురాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై డాక్టర్ సమాధానమిస్తూ పోస్టుమార్టం సెంటర్ నిర్మాణం దాదాపు పూర్తికావచ్చిందని, త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా హార్ట్ సమస్యలు వచ్చిన వారికి అత్యవసర వైద్యసాయం కింద రూ.40వేలు విలువ చేసే స్టెమి ఇంజక్షన్ స్థానిక ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చిందని, సర్పంచ్‌లు ఈ విషయంలో అందరికీ అవగాహన కల్పించాలని కోరారు.

ఈవోపీఆర్‌డీ మహేశ్ మాట్లాడుతూ వచ్చే వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా మోటార్లు సిద్ధం చేసుకోవాలని, వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉండడం వల్ల మోటారు ఆగి తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూసుకోవాలని తెలిపారు. ఈపీడీసీఎల్ జేఈ శ్రీనురాజు మాట్లాడుతూ విద్యుత్ సమస్యల నివారణకు అదనపు లైన్ల ఏర్పాటుతో పాటు ట్రాన్స్‌ఫార్మర్లు కూడా వేస్తున్నామన్నారు. నరసయ్యపేట వద్ద స్థలం అప్పగించిన వెంటనే సబ్‌స్టేషన్ నిర్మాణం ప్రారంభిస్తామన్నారు. సమావేశంలో తహసీల్దార్ అంబటి రామారావు, ఎంపీడీవో ఆంజనేయులు వైస్ ఎంపీపీ బి.ఈశ్వరరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జి.కోడూరు.. ఉద్యోగుల బేజారు!

మండలంలో ఇప్పుడు ఆ పంచాయతీ పేరు వింటేనే ఉద్యోగులు హడలెత్తిపోతున్నారు. అక్కడ పనిచేస్తే ఎప్పుడు ఎటువంటి ముప్పు వాటిల్లుతుందోనని బెంబేలెత్తిపోతున్నారు. కారణం, రెండు పార్టీల నాయకులు తమ రాజకీయ వైరంతో ఉద్యోగులపై ఫిర్యాదులు చేస్తుండడమే!

ఆ పంచాయతీలో విధులకు భయాందోళన

రాజకీయ వైరంతో ఇరు పార్టీల నేతల ఫిర్యాదులు

విధుల నిర్వహణకు హడలిపోతున్న కార్యదర్శులు



జి.కోడూరు సచివాలయం/పంచాయతీ కార్యాలయం

మాకవరపాలెం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జి.కోడూరు పంచాయతీ ఎప్పుడూ ఏదో ఒక వివాదంలో చిక్కుకుంటున్నది. దీంతో అధికారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ పంచాయతీలో అధికారంలో ఉన్న పార్టీ నాయకుల పెత్తనం ఎక్కువగా ఉంటుంది. వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇక్కడ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేశారని గ్రామానికి చెంటిన టీడీపీ నాయకుడు మళ్ల జయరాం అనేక ఫిర్యాదులు చేశారు. అప్పటి ఈవోపీఆర్‌డీ సీతామహాలక్ష్మి అక్రమాలు ఏమీ జరగలేదని విచారణ లేకుండానే ముగించారు. ఇప్పుడు ఆమె ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీవో బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ప్రభుత్వం మారడంతో అదే అధికారి అదే ఫిర్యాదుపై విచారణ చేసి నిధులు దుర్వినియోగం చేశారని ఉన్నతాధికారులకు తెలియజేయడంతో జిల్లా కలెక్టరు సర్పంచ్‌తో పాటు ముగ్గురు కార్యదర్శులను సస్పెండ్ చేశారు. దీంతో గ్రామంలో ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది.

అయితే 31 పంచాయతీల్లో 25 పంచాయతీ కార్యదర్శులు మాత్రమే ఉన్నారు. అయితే జి.కోడూరు పంచాయతీకి ఏ కార్యదర్శి వెళ్లనని చెప్పడంతో ఎంపీడీవో ఆలోచనలో పడ్డారు. ఇదిలా ఉంటే నెల రోజుల క్రితం ఇక్కడ పనిచేస్తున్న రెగ్యులర్ వీఆర్‌వోను కూడా ఆరోపణలతో మార్చివేశారు. ప్రస్తుతం జి.వెంకటాపురం కార్యదర్శికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఏదేమైనా జి.కోడూరు పంచాయతీ అంటే ఇటు పంచాయతీ కార్యదర్శులతో పాటు అటు రెవెన్యూ వీఆర్‌వోలు కూడా బెంబేలెత్తిపోతున్నారు.

ప్రైవేటుకు దీటుగా విద్యా బోధన చేయండి

▸▸ జిల్లా విద్యా శాఖాధికారి గిడ్డి అప్పారావునాయుడు



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈవో అప్పారావునాయుడు

కృష్ణాదేవిపేట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యా బోధన చేయాలని అనకాపల్లి జిల్లా విద్యా శాఖాధికారి గిడ్డి అప్పారావునాయుడు సూచించారు. గొలుగొండ మండలంలోని ఏఎల్‌పురం ఉన్నత పాఠశాలలో శనివారం స్కూల్ కాంప్లెక్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల బెంచీపై కుర్చొని ఉపాధ్యాయులు చెప్పే అంశాలను విన్నారు. విద్యార్థుల స్థితిగతులు, విద్యా బోధన, సదుపాయాలు, ఇతర అంశాలపై ఎంఈవో-2 మూర్తి వివరించారు. అలాగే వెనుకబడిన విద్యార్థులపై ఏ విధమైన దృష్టిసారిస్తున్నారో తెలిపారు. అనంతరం డీఈవో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 3, 4, 5 తరగతులను సమీపంలోని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేశారని, వీటిని ప్రభుత్వం మరలా తిరిగి వచ్చే ఏడాదికి పునఃప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో వెనుబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులు రాత్రి 10 గంటల వరకు ఇళ్ల వద్ద చదువుకునేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్ష అడిషనల్ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆర్.జయప్రకాశ్, గొలుగొండ ఎంఈవోలు సత్యనారాయణ, మూర్తి, సీఆర్‌పీలు, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

ఉపాధి నిధులతో ఇంకుడు గుంతల నిర్మాణం

▸▸ డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ పూర్ణిమాదేవి



ఇంకుడు గుంతలను పరిశీలిస్తున్న పీడీ పూర్ణిమదేవి

కె.కోటపాడు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం నిధులతో ఇంకుడు గుంతలు నిర్మిస్తున్నట్టు డ్వామా పీడీ పూర్ణిమదేవి తెలిపారు. మండలంలోని కె.కోటపాడు, కె.సంతపాలెం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పథకం పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంకుడు గుంతలు నాణ్యంగా నిర్మించాలని సూచించారు. ఇంటిలో వాడుకనీరు పరిసరాలలో నిల్వ ఉండకుండా ఉండటానికి, భూగర్భ జలాలు పెరగడానికి ఇంకుడు గుంతలతో అవకాశాలు ఉంటాయన్నారు. ఒక్కో గుంతకు రూ.6,500 మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా ఏపీడీ బి.శ్రీనివాసరావు, ఎంపీడీవో సాంబశివరావు, ఈవోపీఆర్డీ రమణ, ఎన్ఆర్‌ఈజీఎస్ ఏపీవో అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

పెద్దిపాలెంలో జీడి తోట దగ్ధం

మాకవరపాలెం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలో పెద్దిపాలెంలో జీడితోట దగ్ధమైంది. గ్రామంలో సత్తిబాబు, లక్ష్మి, అప్పలనాయుడుతో పాటు తొమ్మిది మంది రైతులకు చెందిన ఆరు ఎకరాల జీడి, టేకు తోట కాలిబూడిదైంది. పూత దశలో ఉన్న తోటలు మంటలకు ఆహుతి కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల నుంచి వివరాలు తీసుకుని ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఆర్‌ఐ జట్టి తెలిపారు.


ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వ్యక్తిపై క్రిమినల్ కేసు

రావికమతం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా వ్యవసాయ భూమిని లేఅవుట్‌గా మార్చడంతోపాటు పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్టు తహసీల్దార్ వెంకటరమణ శనివారం తెలిపారు. గొంప ఎంపీటీసీ సభ్యుడు గెంజి సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ వివాదస్పద భూమిని శనివారం తహసీల్దార్ రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు. గుడ్డిప రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 44, 45లో అగనంపూడికి చెందిన వ్యక్తి 14 ఎకరాల జిరాయితీ భూమిని కొనుగోలు చేశారన్నారు. ఈ భూమికి అనుమతులు లేకుండా లేఅవుట్‌గా మార్చారని తమ విచారణలో తేలిందన్నారు. అలాగే ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నట్టు సర్వేలో వెల్లడి కావడంతో అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎస్‌ఐకి సిఫార్స్ చేసినట్టు తహసీల్దార్ తెలిపారు.



ఆక్రమిత భూమిని పరిశీలిస్తున్న తహసీల్దార్ వెంకటరమణ

అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ



అభయాంజనేస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే బండారు, నాయకులు

కె.కోటపాడు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చౌడువాడ గవరపేటలో నూతనంగా నిర్మించిన ఆలయంలో అభయాంజనేయస్వామి విగ్రహాన్ని శనివారం ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు పాల్గొని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మహిళల కోలాటం పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మధ్యాహ్నం అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రొంగలి మహేశ్, సర్పంచ్ దాడి ఎరుకునాయుడు, కూటమి నాయకులు బత్తి రమణ, చల్లా సత్యనారాయణమూర్తి, పూడి నారాయణమూర్తి, బొడ్డు అక్కునాయుడు, దొట్ల శ్రీనురాజు, తనకల పట్టాలు, కుంచా అంజిబాబు, ఎస్.అచ్చంనాయుడు, ఎస్.అప్పారావు, ఎం.వెంకటరావు, పి.గణేశ్ పాల్గొన్నారు.

భూ ఆధార్‌తోనే పథకాల వర్తింపు



కొత్తపెంటలో రైతు నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖాధికారి మోహనరావు

దేవరాపల్లి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): భూ ఆధార్ ఉన్న వారికి మాత్రమే భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని జిల్లా వ్యవసాయాధికారి బి.మోహనరావు తెలిపారు. మండలంలోని కొత్తపెంట, దేవరాపల్లి రైతు సేవా కేంద్రాల్లో రైతు నమోదు కార్యక్రమాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సిబ్బంది పనితీరుపై పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టాదారు పాసుపుస్తకం ఉన్న ప్రతి ఒక్కరూ రైతు సేవా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆధార్ మాదిరిగానే ఒక ఐడీ నంబర్ వస్తుందని, దీని ద్వారానే కేంద్ర ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి ఎల్.వై.కాంతమ్మ, విస్తరణాధికారి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి ఎడ్ల పరుగు పోటీలు

చీడికాడ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చుక్కపల్లి గ్రామంలో ఆదివారం జిల్లా స్థాయి ఎడ్ల పరుగు పోటీలు నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. అభయాంజనేయస్వామి తీర్థ మహోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు జరుగుతాయని చెప్పారు.అలాగే మహిళలకు కోలాటం పోటీలు ఏర్పాటు చేశామన్నారు. విజేతలకు నగదు బహుమతులు ఇవ్వనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు.

రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ

నర్సీపట్నం అర్బన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం రోడ్డు భద్రతపై ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. పట్టణ పోలీసు స్టేషన్ నుంచి ర్యాలీ ప్రారంభమై పెదబొడ్డేపల్లి జంక్షన్ వరకు సాగింది. రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకుని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు కోరారు. హెల్మెట్‌ను ప్రతీ ఒక్కరూ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ సీఐలు గోవిందరావు, రేవతమ్మ, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

18న విఘ్నేశ్వరస్వామి ఆలయ భూములకు కౌలు వేలం

చోడవరం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): స్వయంభూ విఘ్నేశ్వరాలయానికి చెందిన భూమికి ఈ నెల 18న అంకుపాలెం గ్రామ సచివాలయంలో కౌలు వేలం నిర్వహిస్తున్నట్టు దేవదాయ శాఖ ఈవో ఎస్‌వీవీ.సత్యనారాయణ శనివారం తెలిపారు. మూడేళ్ల కాలానికి నిర్వహిస్తున్న ఈ కౌలు వేలంలో పాల్గొనదలచిన రైతులు రూ.5 వేలు దరావత్తుగా చెల్లించాల్సి ఉంటుందని వారు తెలిపారు.

రావణాపల్లిలో ఘనంగా గౌరీపరమేశ్వరుల మహోత్సవం

గొలుగొండ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రావణాపల్లి గ్రామంలో శనివారం గౌరీపరమేశ్వరుల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరీపరమేశ్వరులను పుర వీధుల్లో ఊరేగించారు. అలాగే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యుత్ దీపాల అలంకరణలను ఏర్పాటు చేశారు. అనంతరం రావణాపల్లి రిజర్వాయర్‌లో గౌరీపరమేశ్వరుల ప్రతిమలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కొల్లి సత్యనారాయణ, కిలపర్తి పెద్దిరాజు, భక్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

నాతవరం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మను మద్దతుగా తాండవ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కరక సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు. చినగొలుగొండపేట గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎన్.వెంకటరమణ, నాయకులతో కలసి ఈ కార్యక్రమం చేపట్టారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో అందరికీ అందుబాటులో ఉండే రఘువర్మను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లి బాపన్ననాయుడు పాల్గొన్నారు.

రావికమతంలో...

రావికమతం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గాదె శ్రీనివాసులునాయుడు శనివారం ప్రచారం నిర్వహించారు. మోడల్ స్కూల్, గర్నికం, కెజీబీవీ, కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల, జడ్పీ హైస్కూల్‌లలో ఉపాధ్యాయులను కలిసి తనకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు డి.గోపినాథ్, రిటైర్డ్ హెచ్ఎం వి.నాగేశ్వరావు, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు ఏ.వీర ప్రకాశ్, నాయకులు వేములపూడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ స్టేషన్‌లో పారిశుధ్య కార్యక్రమం

నర్సీపట్నం అర్బన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీసు స్టేషన్ ఆవరణలో శనివారం స్వచ్ఛతే సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణలో చెత్తాచెదారం తొలగించారు. అలాగే మునిసిపాలిటీ సిబ్బంది ఆధ్వర్యంలో పెదబొడ్డేపల్లి గ్రామంలో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జయంతి, మునిసిపల్ కమిషనర్ సురేంద్ర, సీఐ సునీల్‌కుమార్, ఎస్ఐ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాట్సాప్‌లో ప్రభుత్వ సేవలు



(విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి)

స్మార్ట్ ఫోన్ వినియోగదారులందరికీ వాట్సాప్ అత్యవసరమైన యాప్‌గా మారిపోయింది. సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం, ఫొటోలు, పీడీఎఫ్‌లు పంపించడం, కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులతో నిత్యం అందుబాటులో ఉండేందుకు ఇది చక్కని సాధనం. ఉదయం లేచింది మొదలు రాత్రి నిద్ర పోయే వరకు వాట్సాప్ వెనుకే జీవితం పరుగులు పెడుతోంది. ఇప్పటివరకు సమాచారం, వినోదం కోసం మాత్రమే వినియోగించే ఈ యాప్‌ను రాష్ట్ర ప్రభుత్వం 'మన మిత్ర' పేరుతో వివిధ రకాల సేవలను పొందేందుకు అవకాశం కల్పించింది. సాంకేతికత కొత్తపుంతలు తొక్కుతున్న సమయంలో ఇలా ఎవరి సెల్‌ఫోన్ నుంచి వారే తమకు కావాల్సిన ప్రభుత్వ సేవలను పొందేలా తీర్చిదిద్దింది.

రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ పాలనకు తెరతీసి పౌరులకు 161 రకాల సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇలాంటి సాంకేతికతతో సేవలందించడం ప్రపంచంలోనే మొదటిసారని నిపుణులు చెపుతున్నారు. మన మిత్ర పేరుతో దీనిని ప్రజల చెంతకు చేర్చిన ప్రభుత్వం ఇందుకోసం 9552300009 నంబరును కేటాయించింది. ఇక నుంచి వివిధ రకాల ధ్రువపత్రాల కోసం కార్యాలయాలు, అధికారులు, సిబ్బంది చుట్టూ తిరగనవసరం లేకుండా, మధ్యవర్తులు, మామూళ్ల లాంటి బెడద తప్పేలా 'మన మిత్ర' సేవలందించనుంది. వరదలు, అత్యవసర సమాచారం వంటివి దీనిద్వారా పౌరులకు అత్యంత వేగంగా అందనున్నాయి. తొలి విడతలో విద్యుత్, దేవదాయ, రెవెన్యూ, పురపాలక శాఖ, రవాణా సంస్థ సేవలతో పాటు, వినతులను స్వీకరించనుంది. మొత్తంగా 520 రకాల పౌర సేవలను మన మిత్రలో అందించాలన్నది ప్రభుత్వ ధ్యేయం. ప్రస్తుతం తెలుగు, ఆంగ్ల భాషల్లో సేవలు లభిస్తున్నాయి. మరిన్ని భాషలు జోడించే దిశగా కసరత్తు జరుగుతోంది.

మన మిత్ర నంబరు 95523 00009

- హాయ్ అని టైప్ చేస్తే చాలు..
- అందుబాటులోని సర్వీసులు ప్రత్యక్షం

అందుబాటులో సర్వీసులు

తొలి ప్రయత్నంలో విద్యుత్తు, ఏపీఎస్ ఆర్టీసీ, దేవదాయ, రెవెన్యూ, పురపాలక శాఖల సేవలతో పాటు ఈ శాఖలో వినతులను స్వీకరిస్తారు.ముందుగా సెల్ ఫోన్‌లో 95523 00009 నంబరును ఫీడ్ చేసుకోవాలి. వాట్సాప్‌లో ఈ నెంబరుకు హాయ్ అనే సందేశాన్ని పంపించాలి. ప్రస్తుతం ఎనిమిది విభాగాల సేవలు కనిపిస్తాయి. తిరిగి సేవను ఎంచుకోండి అనే సమాచారం తెలుగులో వస్తుంది. సేవను క్లిక్ చేస్తే, అందుబాటులో ఉన్న సేవలు శాఖల పేర్లతో కనిపిస్తాయి. వీటిలో మనకు ఏది అవసరమో క్లిక్ చేయాలి. ఉదాహరణకు వివిధ ధ్రువ పత్రాల కోసం రెవెన్యూ శాఖను ఎంచుకుంటే అందులో మనకు ఏది అవసరమో దానిని ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. ఆయా పత్రాలకు కావాల్సిన వాటిని జత చేయాల్సి ఉంటుంది. ఉదాహరణకు ఆధార్ నంబర్లు అడిగితే సంబంధిత చూపించిన కాలమ్ బాక్సులో టైప్‌చేయాల్సి ఉంటుంది. ఎంచుకున్న సేవల ఆధారంగా వ్యక్తిగత వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. ఫిర్యాదులు, పరిష్కార సేవలు అందుబాటులో ఉంటాయి. దీనిద్వారా ఫిర్యాదు పరిస్థితిని తెలుసుకునే వీలుంటుంది. దీంతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధికి చేసిన దరఖాస్తు పరిస్థితిని కూడా తెలుసుకునే వీలుంది. ఇక విద్యుత్ బిల్లులు, ఆస్తి పన్నులు చెల్లించవచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించిన భూముల రికార్డులు, వివిధ ధ్రువీకరణ పత్రాలు పొందవచ్చు. ఏపీఆర్టీసీ టికెట్ బుకింగ్, రద్దు వంటివి ఉన్నాయి. దేవదాయ విభాగంలో రాష్ట్ర పరిధిలోని తిరుపతి మినహా ఇతర ముఖ్యమైన దేవాలయాలకు సంబంధించిన సేవలు పొందవచ్చు. దర్శనం, గదుల బుకింగ్, సేవలు, దానాలు వంటివి ఉంటాయి. నగరంలోని సింహాచలం దేవస్థానంతో పాటు కాణిపాకం, విజయవాడ దుర్గాదేవి ఆలయం, అన్నవరం, ద్వారకా తిరుమల, శ్రీకాళహస్తి దేవాలయాల సేవలున్నాయి.



వాట్సాప్‌లో మొదటగా వచ్చే మెసేజ్



నగరాల పరిధిలో...

నగరాల్లో నివసిస్తున్న వారు తమకు కొత్త కొళాయి కనెక్షన్, ట్రేడ్ లైసెన్స్, ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్ను, నీటి పన్ను చెల్లించవచ్చు. రెవెన్యూ పరిధిలో 13 సేవలు అందుబాటులో ఉన్నాయి. ఎన్టీఆర్ వైద్యసేవకు సంబంధించి కొన్ని సేవలున్నాయి. పోలీసు శాఖలో పోయిన ధ్రువపత్రాలపై ఫిర్యాదు చేయవచ్చు. విద్యా విభాగంలో విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించారు. ఆర్టీసీ సేవల్లో ఎక్కడి నుంచి ఎక్కడకు ప్రయాణించాలో నమోదుచేస్తే, బస్సుల లభ్యత, టిక్కెట్ ధర చూపిస్తుంది. టికెట్ బుక్ చేసుకుంటే బస్సు బయలుదేరే సమయానికి ముందుగా రిమైండర్ వస్తుంది. రానున్న రోజుల్లో ప్రస్తుతం ఉన్న శాఖల్లోనే ఇతర సేవలూ అందుబాటులోకి రానున్నాయి.

శరవేగంగా వాటర్ గ్రిడ్ పనులు

... 5వ పేజీ తరువాయి

సమీపంలోని జలాశయాల నుంచి క్లస్టర్లలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకులకు నీరు సరఫరా చేసి ఆయా ట్యాంకుల ద్వారా ఇంటింటికీ కొళాయిల ద్వారా నీరు సరఫరా చేయనుంది. వాటర్ గ్రిడ్ పథకం అమలుకు రూ.300 కోట్ల ప్రాథమిక అంచనా వ్యయంతో పనులు ప్రారంభించి వేగవంతం చేసింది. జిల్లా గ్రామీణ నీటి సరఫరాల శాఖాధికారులు ఇప్పటికే కొన్ని గ్రామాల్లో గతంలో తుది దశలో ఉన్న నిర్మాణాలను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. జిల్లాలో వాటర్ గ్రిడ్ పథకం కింద ప్రారంభించిన నిర్మాణ పనులను ఏప్రిల్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు గ్రామీణ నీటి సరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు.

ఎనిమిది రోజులైనా లభించని ముగ్గురి ఆచూకీ

నర్సీపట్నం, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కాపువీధిలో నివాసం ఉంటున్న బట్ట రాణి, తన తల్లి చక్రమ్మ, పెద్ద కుమారుడు రాజేశ్‌ల ఆచూకీ ఎనిమిది రోజులుగా దొరక్కపోవడంతో కుటుంబ సభ్యుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈనెల 8న బట్ట రాజేశ్ తన తల్లి, అమమ్మను తీసుకొని ఇంటి నుంచి వెళ్లిపోయిన విషయం తెలిసిందే. రాజేశ్ తమ్ముడు బట్ట మోహన్ ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ

- ద్విచక్ర వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి : ఎస్పీ తుహిన్ సిన్హా సూచన

అనకాపల్లి టౌన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి):

ప్రతి ద్విచక్ర వాహనచోదకుడు విధిగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని ఎస్పీ తుహిన్ సిన్హా సూచించారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అనకాపల్లి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం జరిగిన హెల్మెట్ బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. అలాగే సీఎంఆర్ షాపింగ్‌మాల్, సాగర్ సిమెంట్‌లు సీఎస్ఆర్ నిధులతో ఇచ్చిన 75 స్టాపర్ బోర్డులను ఆయన ప్రారంభించారు. హోండా షోరూమ్ సీఎస్ఆర్ నిధుల నుంచి ఇచ్చిన 30 హెల్మెట్‌లను పోలీసులకు ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని సూచించారు. నెల రోజుల పాటు జిల్లాలో పోలీస్, ఆర్టీవో, రెవెన్యూ యంత్రాంగంతో కలిసి రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది రోడ్డు సేఫ్టీపై వివిధ రూపాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. నాణ్యమైన హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాలు గురించి, హెల్మెట్ ధరించకపోవడం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు అనకాపల్లి ట్రాఫిక్ సీఐ ఎం.వెంకటనారాయణ ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించినట్టు చెప్పారు. వాహనచోదకులు రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలని, ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. రింగురోడ్డు జంక్షన్ నుంచి మెయిన్ రోడ్డు మీదుగా నెహ్రూచౌక్ వరకు, అక్కడి నుంచి కొత్తూరు డీఎస్పీ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎం.దేవప్రసాద్, ఆర్టీవో జి.మనోహర్, ఎస్‌బీ డీఎస్పీ బి.అప్పారావు, అనకాపల్లి డీఎస్పీ ఎం.శ్రావణి, ట్రైనీ డీఎస్పీ ఎంవీకే చైతన్య, సీఐలు ఎం.వెంకట నారాయణ, ఎస్.లక్ష్మణమూర్తి, టీవీ విజయ్‌కుమార్, జి.అశోక్‌కుమార్, ఏ.స్వామినాయుడు, ఎస్‌ఐలు, సిబ్బంది, పలు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెల్మెట్‌ధారణపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు.


ప్రతిజ్ఞ చేస్తున్న ఎస్పీ తుహిన్ సిన్హా, పోలీస్ అధికారులు

పిల్లలను ఓ కంట కనిపెట్టండి

... 5వ పేజీ తరువాయి

ఒత్తిడి నుంచి ఉపశమనం పొంది మళ్లీ బ్రెయిన్ రిఫ్రెష్ అవుతుంది. అయితే, చాలా మంది ఫోన్‌లో వీడియోలు చూస్తూ మెదడు మరింత ఒత్తిడికి గురయ్యేలా చేస్తున్నారు. దీనివల్ల మనిషి ఆలోచనల్లో మార్పులు చోటుచేసుకుంటాయి. ముఖ్యంగా పిల్లల్లో అయితే మెదడు భిన్నరకాలుగా స్పందిస్తుందని వైద్యులు పేర్కొంటున్నారు.

తీవ్రంగా స్పందించే తీరు..

12 నుంచి 14 ఏళ్ల వయసుకు వచ్చేసరికి కొంతమంది పిల్లల వ్యవహారశైలి పూర్తి భిన్నంగా ఉంటోంది. కోర్కెలు పెరుగుతున్నాయి. వాటిని తీర్చుకునే మార్గాల కోసం అన్వేషిస్తుంటారు. ఆ సమయంలో పిల్లలను తల్లిదండ్రులు మరింత జాగ్రత్తగా కనిపెట్టుకుని ఉండాలి. పిల్లల స్నేహితులు, వారి అలవాట్లు, తిరిగే ప్రదేశాలు గురించి స్పష్టమైన అవగాహన ఉండాలి. లేకపోతే తప్పుడు మార్గాల వైపు వెళ్లే ప్రమాదం ఉంది. పిల్లల వ్యవహారశైలి భిన్నంగా ఉంటే మాత్రం కాస్త అప్రమత్తంగా ఉండి తల్లిదండ్రులు వారితో ఎక్కువ సమయం గడపడం ద్వారా విపరీతమైన సమస్యలకు దారితీయకుండా కాపాడుకోవచ్చు. ఈ వయసులో పిల్లలు అనేకం కోరుతుంటారు. వాటిని తీర్చే విషయంలో తల్లిదండ్రులు కొంత జాగ్రత్తగా వ్యవహరించాలి.

ఆర్థిక పరిస్థితులు, కుటుంబ ఇబ్బందులు వంటివి అర్థమయ్యేలా చెప్పి కాదనాలి. అవసరమైనవి అయితే కొంత ఇబ్బంది అయినా కొనవచ్చు. అవసరం లేనివి అడిగితే మాత్రం...ఆ విషయాన్ని అర్థమయ్యేలా చెప్పాలి. కొట్టో, తిట్టో వద్దని చెప్పడం వల్ల పిల్లలు మరింత అగ్రెసివ్‌గా తయారై, తల్లిదండ్రుల పట్ల కసిని పెంచుకునే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు.

గుడ్ పేరెంటింగ్‌తో పరిష్కారం

గుడ్ పేరెంటింగ్ అన్నది చాలా కీలకం. పిల్లలను పెంచే విధానమే భవిష్యత్తులో వారి జీవితాలకు భరోసాను కల్పిస్తుంది. ప్రతిరోజూ కొంత సమయం పిల్లలతో గడపాలి. చిన్న వయసు నుంచి ఇలా సమయం వెచ్చించడం చాలా మంచిది. పదేళ్లు దాటిన తరువాత మాత్రం తప్పనిసరి. అప్పుడే పిల్లల్లో వచ్చే విపరీతమైన మార్పులను గుర్తించి వాటిని సరి చేసేందుకు అవకాశం ఉంటుంది. ప్రతిరోజూ మంచి,చెడులు, సమాజంలో వస్తున్న మార్పులు, ఇంట్లో ఉన్న పరిస్థితులను, వారి బాధ్యతలను తెలియజేస్తూ ఉండాలి. గుడ్ పేరెంటింగ్ మాత్రమే పిల్లలను మంచి మార్గంలో తీసుకువెళ్లేందుకు దోహదం చేస్తుందని నిపుణులు చెబున్నారు.

ఇలా చేయాలి..

చిన్న వయసు నుంచి పిల్లలను నలుగురితో కలిసేలా చేయాలి. శారీరక శ్రమ కలిగించే యాక్టివిటీస్‌లో భాగం చేయడం ద్వారా ఫోన్ వంటి వాటికి దూరంగా ఉంచవచ్చు. ఇరుగుపొరుగుతో కలిసి ఆడుకునేలా ప్రోత్సహించాలి. దీనివల్ల పిల్లల్లో ఆత్మన్యూనతా భావం తగ్గుతుంది. పెద్దలు చెప్పే మాటలను వినేలా అలవాటు చేయాలి. పుస్తకాలు చదివేలా ప్రోత్సహించాలి. ఇలా చేయడం వల్ల పిల్లల్లో మొండితనం తగ్గుతుంది.

ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలి

- డాక్టర్ ముత్యాల బాలాజీ, మానసిక నిపుణులు

కొన్నాళ్లుగా పిల్లల్లో అతి ప్రవర్తన ప్రధానమైన సమస్యగా ఉంటోంది. కౌమార దశ దాటిన తరువాత పిల్లల్లో ఈ తరహా వ్యవహారశైలి అధికంగా కనిపిస్తోంది. ఎంత చెప్పినా పిల్లలు దారిలోకి రావడం లేదని తల్లిదండ్రులు మా వద్దకు తీసుకువస్తున్నారు. అటువంటి వారికి కౌన్సెలింగ్ చేయాల్సి వస్తోంది. తల్లిదండ్రులు ప్రాథమిక దశలో పిల్లల వ్యవహారశైలిని గుర్తించి చక్కదిద్దే ప్రయత్నం చేస్తే ఈ ఇబ్బంది ఉండదు. పిల్లల్లో నియంత్రించలేని ప్రవర్తన, కడుపు నొప్పి, తలనొప్పి, దీర్ఘకాలం విచారంగా ఉండడం, కారణం లేకుండా బరువు తగ్గడం, చదువులో చురుకుదనం లేకపోవడం, మానసిక కల్లోలం, చికాకు వంటి లక్షణాలు కనిపిస్తే అప్రమత్తం కావాలి. ప్రతి చిన్నదానికి అలగడం, కోప్పడడం వంటివి కూడా పిల్లల్లో మానసిక ఇబ్బందులకు కారణంగా గుర్తించాలి.

కీచక పీఈటీ విధుల నుంచి తొలగింపు

... 5వ పేజీ తరువాయి

సత్యనారాయణ, మూర్తితో వచ్చిన డీఈవో తొలుత హెచ్‌ఎం శ్రీనివాసరావుకు షోకాజ్ నోటీసు ఇచ్చారు. అనంతరం ఈ సంఘటనపై విచారణ చేపట్టారు.

పలువురు మహిళా ఉపాధ్యాయులను, తరువాత విద్యార్థినులు, తల్లిదండ్రులను వేర్వేరుగా విచారణ జరిపారు. కాంట్రాక్టు వ్యాయామ ఉపాధ్యాయుడు కుందూరు నూకరాజు విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్టు విచారణలో తేలింది. దీంతో అతనిని విధుల నుంచి తొలగించారు. ఇతర రాష్ట్రాలకు విద్యార్థినులను ఆటల పోటీలకు పంపితే తోడుగా ఉపాధ్యాయినిని కూడా పంపాల్సి ఉంది. దీనిని పట్టించుకోకుండా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన హెచ్‌ఎం శ్రీనివాసరావుపై కలెక్టర్‌కు నివేదిస్తామని డీఈవో తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. కృష్ణాదేవిపేట పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

క్రైం... crime news

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి


గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

అనకాపల్లి టౌన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): రైలు ఢీకొన్న సంఘటనలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడని జీఆర్పీ ఎస్ఐ కేటీఆర్ లక్ష్మి శనివారం తెలిపారు. అగనంపూడి కాలనీ వద్ద మృతదేహం లభ్యమైందన్నారు. అతను రైలు ఢీకొనడం వల్ల చనిపోయి ఉంటాడన్నారు. మృతుడి వయసు 55 ఏళ్లు ఉంటుందని, 5.3 అడుగుల ఎత్తు, చామనఛాయ రంగు కలిగి ఉన్నాడన్నారు. అతను ఎరుపు రంగు గల ఆఫ్ హ్యాండ్స్ నెక్ టీషర్టు, తెలుపు, నలుపు నిలువగడుల నిక్కరు ధరించి ఉన్నాడన్నారు. సంఘటనా స్థలం చుట్టుపక్కల ఎంత వెతికినా ఎటువంటి ఆధారాలు లభించలేదన్నారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు సెల్ నంబరు 7382058996ను సంప్రతించాలని ఆమె కోరారు.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

రోలుగుంట, ఫిబ్రవరి 15 (ఆంధ్ర జ్యోతి): ప్రేమ వ్యవహారంలో మనస్తాపం చెందిన యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని వడ్డిపలో చోటుచేసుకుంది. దీనిపై ఎస్ఐ రామకృష్ణారావు అందించిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని వడ్డిప గ్రామానికి చెందిన వైదాసు సందీప్ (20) నర్సీపట్నంలో ఓ షాపులో పనిచేస్తున్నాడు. ఇటీవల కోటవురట్ల మండలం రామచంద్రపురానికి చెందిన అమ్మాయితో ప్రేమలో పడ్డాడు. విషయం అమ్మాయి ఇంట్లో తెలియడంతో పెద్దలు నర్సీపట్నం మునిసిపాలిటీ పెదబొడ్డేపల్లిలో పంచాయితీ పెట్టి సందీప్‌ను హెచ్చరించారు. దీంతో సందీప్ మనస్తాపం చెంది శనివారం ఉదయం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తండ్రి శివ, తల్లి వెంకటలక్ష్మిల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రామకృష్ణారావు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

75 కిలోల గంజాయితో ఇద్దరి అరెస్టు

రోలుగుంట, ఫిబ్రవరి 15 (ఆంధ్ర జ్యోతి) : మండలంలోని వడ్డిప-కొంతలం గ్రామాల మధ్యలో శనివారం ఉదయం 75 కిలోల గంజాయితో ఇద్దరిని అరెస్టు చేసినట్టు కొత్తకోట సీఐ కోటేశ్వరరావు తెలిపారు. సీఐ అందించిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని వడ్డిప-కొంతలం రహదారిలోని జీడిమామిడి తోటలో గంజాయిని దాచి ఉన్నట్టు సమాచారం రావడంతో ఎస్ఐ రామకృష్ణారావు తన సిబ్బందితో దాడి చేశారు. ఘటన స్థలానికి చేరుకుని వారు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని 75 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని లోసింగి గ్రామానికి చెందిన కొర్రా నవీన్‌తోపాటు మరో వ్యక్తిని అరెస్టు చేశారు. కొర్రా నవీన్ ఒడిశాకు చెందిన ఖిలా సోమనాథ్ నుంచి గంజాయి కొనుగోలు చేసి తిరుపతిలో ఉన్న కొనుగోలుదారునికి అమ్మడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.3.75 లక్షలు ఉంటుందని సీఐ కోటేశ్వరరావు తెలిపారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నాడని తెలిపారు. అరెస్టు చేసిన నిందితులను రిమాండ్‌కు తరలించినట్టు ఆయన తెలిపారు.

సచివాలయ ఉద్యోగి ఇంట్లో భారీ చోరీ

- పెదబొడ్డేపల్లి శ్రీరామనగర్ కాలనీలో ఘటన
- 13 తులాల బంగారం, రూ.10 వేల నగదు అపహరణ

నర్సీపట్నం, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): పట్టనంలోని పెదబొడ్డేపల్లి రామ్‌నగర్ కాలనీలో సచివాలయ ఉద్యోగి ఇంట్లో శుక్రవారం రాత్రి భారీ చోరీ జరిగింది. బాధితుడు అందించిన వివరాలిలా ఉన్నాయి. కొండపాలెం సచివాలయంలో జూనియర్ లైన్‌మన్‌గా పనిచేస్తున్న కాళ్ల రాంజీ పెదబొడ్డేపల్లి రామ్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి ఇంటికి తాళం వేసుకొని భార్యతో ఎస్సీ కాలనీలో ఉంటున్న అత్తగారి ఇంటికి వెళ్లాడు. శనివారం ఉదయం ఇంటికి వచ్చి చూసేసరికి తలుపు గెడ తీసి ఉంది. తలుపుకి వేసిన తాళం కప్ప కనపించలేదు. పడక గదిలోని బీరువా తెరిచి దుస్తులు చెల్లా చెదురుగా పడి ఉండడం గమనించి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. భార్య మెడలో పుస్తెలతాడు, ఉంగరాలు, చైన్ సహా అన్ని బంగారు అభరణాలు బీరువాలో పెట్టి అత్త వారింటికి వెళ్లినట్టు రాంజీ చెప్పాడు. 13 తులాలు బంగారం, రూ.10వేలు నగదు అపహరణకు గురైందని చెప్పారు. డీఎస్పీ శ్రీనివాస్, సీఐ గోవిందరావు సంఘటనా స్థలానికి వచ్చి రాంజీ కుటుంబ సభ్యులను విచారించారు. క్లూస్ టీమ్ వచ్చి వేలిముద్రలు తీసుకున్నారు. పోలీసులు డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేశారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బర్డ్ ఫ్లూ టెన్షన్

... 5వ పేజీ తరువాయి

ఇతర ప్రాంతాలకు వ్యాప్తి చెందే అవకాశం చాలా తక్కువ. అయితే కోడి మాంసం, గుడ్లు తినొచ్చా?...అంటూ పలువురు తెలిసిన వైద్యులను అడుగుతున్నారు. కోడి మాంసాన్ని అధిక డిగ్రీల్లో (160కుపైగా) ఉడికించి తినొచ్చని వైద్యులు చెబుతున్నారు. గుడ్లు కూడా బాగా ఉడకబెట్టి తినడం మంచిది. కొద్దిరోజులపాటు ఆమ్లెట్స్, సగం ఉడికిన గుడ్లు తినకుండా ఉండడం మంచిదంటున్నారు. అలాగే, గ్రిల్డ్ చికెన్, ఉడికీ, ఉడకని చికెన్‌కు దూరంగా ఉంటే మంచిదని సూచిస్తున్నారు. బర్డ్ ఫ్లూ నమోదైన ప్రాంతానికి విశాఖ దూరంగా ఉండడం వల్ల ప్రస్తుతం ఇబ్బందేమీ ఉండదని, కానీ తగిన జాగ్రత్తలను పాటించాలని పేర్కొంటున్నారు. బర్డ్ ఫ్లూ మనుషులకు సోకితే శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, డయేరియా, పొత్తి కడుపులో నొప్పి, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు తెలిపారు. కేసులు నమోదైన పరిసర ప్రాంతాల్లో ప్రజలకు ముప్పు కొంచెం అధికంగా ఉంటుందని, కాబట్టి అటువంటి వారంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

తుమ్మపాలలో వీఎంఆర్‌డీఏ పార్కు

... 5వ పేజీ తరువాయి

నిర్మించడానికి వీలుగా హెల్త్ సిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీనిపై అధికారులు క్షేత్ర స్థాయి పర్యటన చేసి తుమ్మపాలలో చెరువుకు సమీపాన డంపింగ్ యార్డును పరిశీలించారు. అక్కడ ఆస్పత్రుల కోసం హెల్త్‌సిటీ ఏర్పాటు చేయాలని భావించారు. ఆ తరువాత దానిపై చర్చలు జరిపారు. డంపింగ్ యార్డును చదును చేసిన తరువాత వెంటనే అక్కడ నిర్మాణాలు చేపట్టకూడదని, కనీసం ఐదేళ్లు దాటిన తరువాతే నిర్మాణ పనులు ప్రారంభించాలని, లేదంటే సమస్యలు వస్తాయని ఇంజనీరింగ్ అధికారులు సూచించడంతో ఆ స్థలాన్ని పక్కన పెట్టారు.

ట్యాంక్ బండ్ తరహాలో పార్కు అభివృద్ధి

- ప్రణవ్ గోపాల్, చైర్మన్, వీఎంఆర్‌డీఏ

వీఎంఆర్‌డీఏ అనేక చోట్ల అందమైన పార్కులు ఏర్పాటు చేసి ఆహ్లాదాన్ని పంచుతోంది. అనకాపల్లి జిల్లా కేంద్రంలో ఒక్కటి కూడా మంచి పార్కు లేకపోవడంతో ల్యాండ్ మార్కులా నిలిచిపోయేలా పార్కు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. దీని కోసం తుమ్మపాలలో చెరువును పరిశీలించాం. హైదరాబాద్ ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేయాలని భావిస్తున్నాం. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత దీనిపై చర్యలు చేపడతాం.

హెల్త్ సిటీ కోసం ప్రత్యామ్నాయ భూములు

- కె.విశ్వనాథన్, కమిషనర్, వీఎంఆర్‌డీఏ

డంపింగ్ యార్డ్ స్థలం ప్రస్తుతం నిర్మాణానికి పనికి రాదనే విషయాన్ని కలెక్టర్ విజయకృష్ణన్‌కు తెలియజేశాం. ప్రత్యామ్నాయ భూములు కేటాయిస్తామని చెప్పారు. కనీసం ఐదు నుంచి ఎనిమిది ఆస్పత్రులు వచ్చేలా, అక్కడే వివిధ ఆరోగ్య పరీక్షలకు అవసరమైన పరీక్షలు చేసుకునే వెసులుబాటు ఉండేలా ఏర్పాట్లు చేస్తాం. ఆసక్తితో ముందుకు వచ్చే వైద్య సంస్థలకు కేటాయించాలని అనుకుంటున్నాం.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	90.00
లైవ్ ధర	100.00
విత్ స్కిన్	190.00
స్కిన్ లెస్	200.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	465
విజయనగరం	469
శ్రీకాకుళం	469